Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com 03 సోమవారం ఫిబ్రవరి 2025 సంపుటి :2 సంచిక: 131 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-










## అదరగొట్టిన అమ్మాయిలు..

### అండర్ -19 టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌లో భారత్ ఘన విజయం

తెలంగాణ వీణ ఫిబ్రవరి 02

వుమెన్స్ అండర్-19 టీ20 వరల్డ్ కప్‌లో భారత్ ఘన విజయం సాధించింది. ఈ విజయంతో వరుసగా రెండోసారి అండర్ 19 వరల్డ్ కప్‌లో టీమిండియా గెలుపొందింది. ఆదివారం సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్?లో భారత్ 9 వికెట్ల తేడాతో విజయం సాధించి విశ్వవిజేతగా నిలిచింది. సఫారీ జట్టు నిర్దేశించిన 83 పరుగుల లక్ష్యాన్ని, టీమిండియా అమ్మాయిలు 11.2 ఓవర్లలో 1 వికెట్? కోల్పోయి ఛేదించారు. గొంగడి త్రిష 33 బంతుల్లో 44 పరుగులు (8ఐ4) చేసి నాటౌట్‌గా నిలిచింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 82 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్ల విజృంభనతో సఫారీ జట్టు విలవిల్లాడింది. మికీ వాన్ (23 పరుగులు)టాప్ స్కోరర్?. నలుగురు ప్లేయర్లు పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరారు. భారత జట్టు బౌలర్లలో త్రిష 3, పరునిక, ఆయూషి, వైష్ణవి తలో 2, షబ్నమ్ 1 వికెట్ తీశారు.

#### అదరగొట్టిన తెలంగాణ అమ్మాయి త్రిష

ఈ టోర్నీలో తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష అద్భుతంగా రాణించింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో దుమ్మురేపింది. ఈ టోర్నీలో సెంచరీ బాదేసింది. ఫైనల్?లోనూ మూడు వికెట్లతో రాణించి, విజయానికి కారణమై అందరి దృష్టిని ఆకర్షించింది. ఇక ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా గొంగడి త్రిష నిలిచింది.

## జనగణన ఇంకెప్పుడు చేస్తారు..?

● కేంద్రాన్ని నిలదీసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



హైదరాబాద్ : తెలంగాణ వీణ ఫిబ్రవరి 02

జనగణనపై కేంద్రాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిలదీశారు. జనగణన ఇంకెప్పుడు చేస్తారు..? అని ఆమె ప్రశ్నించారు. సమ్మిళిత అభివృద్ధికి జనగణన తప్పనిసరిగా అవసరమని కవిత అన్నారు.జనగణనను కేంద్ర ప్రభుత్వం విస్మరిస్తుందని కవిత మండిపడ్డారు. జనాభా లెక్కలు లేకుండా ప్రగతి ఎలా సాధ్యమవుతుంది..? అని ప్రశ్నించారు. జనాభా లెక్కలు లేమితో వృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు. జనాభా లెక్కలు లేకుండా దేశ సామాజిక, ఆర్థిక పరిస్థితి ఎలా తెలుస్తుంది..? అని అడిగారు. ప్రగతిశీల విధానాలకు జనాభా లెక్కలు తప్పనిసరి ఆమె పేర్కొన్నారు. జనగణనపై కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

## 4న క్యాబినెట్ ముందుకు కులగణన నివేదిక

### తెలంగాణలో బీసీ జనాభా 46.25 శాతం..



తెలంగాణ వీణ ఫిబ్రవరి 02

రాష్ట్రంలో కులగణన లెక్క వెల్లడైంది. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ సుల్తానియా (%ఝఅనవవజూ ాబశ్రీఝఅఱ%) రాష్ట్రంలో కులగణన అంశంపై రూపొందించిన నివేదికను మంత్రివర్గ ఉపసంఘానికి అందజేశారు. మంత్రివర్గ ఉపసంఘం సమావేశమై నివేదికపై చర్చించిన అనంతరం మంత్రి (%వీఱఅఱర్‌వతీ%) ఉత్తమ్ కుమార్‌రెడ్డి (%ఖ్ఖఎ ఖబఝతీ =వఎఎ%) మీడియాతో మాట్లాడారు. వెనుకబడిన తరగతులకు న్యాయం చేయాలనేదే తమ ఆకాంక్ష అని మంత్రి చెప్పారు. రాహుల్‌గాంధీ ఆకాంక్ష మేరకు రాష్ట్రంలో సామాజక, కులగణన సర్వే చేపట్టామని తెలిపారు.మన దేశంలో స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి జనగణన జరుగుతున్నదని, అయితే అసలైన పేదలను గుర్తించేందుకు వీలుపడే కులగణన మాత్రం ఇంతవరకు జరగలేదని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కులగణన చేయాలని అసెంబ్లీ తీర్మానించిందని తెలిపారు. బలహీనవర్గాల అభ్యున్నతికి అవసరమైన వివరాల సేకరణ కోసం కులగణన చేపట్టామని అన్నారు. సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్‌లు పాల్గొన్నారని చెప్పారు.రాష్ట్రంలోని 96.9 శాతం మంది అంటే 3.54 కోట్ల మంది సర్వేలో పాల్గొని తమ వివరాలను అందించారని మంత్రి తెలిపారు. 3.1 శాతం మంది అంటే 16 లక్షల మంది వివిధ కారణాల వల్ల తమ వివరాలను అందించలేదని అన్నారు. రాష్ట్ర మొత్తం జనాభా 3.70 కోట్లని చెప్పారు.

## సీఎం రేవంత్ రెడ్డికి.. ఆ రోగుల లక్షణాలు

### : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్ :తెలంగాణ వీణ ఫిబ్రవరి 02



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ మానసిక స్థితి మీద నాకు సీరియస్ డౌట్స్ ఉన్నాయి.. నాకే కాదు, యావత్తు తెలంగాణకు అనుమానాలు ఉన్నాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.ఆయన ఆలోచనలు, మాటలు, చేతలు చూస్తుంటే యాంటీ సోషల్ పర్సనాలిటీ డిసార్డం), బార్డర్‌లైన్ పర్సనాలిటీ డిసార్డర్ లేదా బైపోలార్ డిసార్డర్ రోగి లక్షణాలుగా కనిపిస్తున్నాయని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. సీఎం బాధ్యతలు ఎవరికైనా తాత్కాలికంగా అప్పజెప్పి వారిని ఎర్రగడ్డలో ఉన్న మెంటల్ హాస్పిటల్ లేదా ఆశా హాస్పిటల్ లేదా చేతన హాస్పిటల్‌లో ఉన్న క్వాలిఫైడ్ మెంటల్ హెల్త్ ప్రొఫెషనల్స్‌కు చూపిస్తే బాగుంటుందేమో ఆలోచించాలని వారి కుటుంబ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

## ఇది భారత బడ్జెట్టా, లేక బీహార్ బడ్జెట్టా?

### : ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

● నిన్న కేంద్ర బడ్జెట్ ప్రకటన బీహార్ కు అత్యధిక కేటాయింపులు

● చేశారంటూ కాంగ్రెస్ విమర్శలు

● తెలంగాణకు ఒక్క ప్రాజెక్టు కూడా ఇవ్వరా అంటూ జీవన్ రెడ్డి ఆగ్రహం

తెలంగాణ వీణ ఫిబ్రవరి 02



మిగతా2లో

## భేషజాలకు పోకుండా హైడ్రా దుకాణం బంద్ చేయండి : హరీశ్‌రావు

హైదరాబాద్ : తెలంగాణ వీణ ఫిబ్రవరి 02



మిగతా2లో

చిన్న చిన్న బిల్డర్లను రోడ్డున పడేస్తూ, వారి ఆత్మహత్యలకు కారణమవుతున్న హైడ్రాపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా భేషజాలకు పోకుండా హైడ్రా దుకాణం బంద్ చేయాలని హరీశ్‌రావు హెచ్చరించారు. బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్మాణ రంగానికి మన హైదరాబాద్, తెలంగాణ స్వర్గధామంగా ఉండే. అద్భుతంగా పదేండ్లు వృద్ధిలో నడిచింది రియల్ ఎస్టేట్ రంగం. లక్షలాది మంది బతికారు. కానీ కాంగ్రెస్ పాలనలో అనాలోచిత నిర్ణయాల వల్ల.. రియల్ ఎస్టేట్ రంగం కుదైలైంది. ఇప్పటికైనా భేషజాలకు పోకుండా హైడ్రా దుకాణాలు బంద్ చేయండి.. హైడ్రా వల్ల అపార్ట్‌మెంట్లు అమ్ముడుపోవడం లేదు. హైడ్రా భయంతో కొనేందుకు వెనకడుగు వేస్తున్నారు. చేసిన అప్పులకు మిత్తిలు కట్టలేకపోవడం, లోన్లు రాకపోవడం, భవిష్యత్ ఆగమ్యగోచరంగా మారడం, నమ్మకం కుదరక చివరకు ప్రాణాలు తీసుకుంటున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.



మిగతా2లో

## మళ్లీ మాదే విజయం..

### ఓటమి భయంతో బీజేపీ గూండాయిజం : కేజ్రీవాల్

తెలంగాణ వీణ ఫిబ్రవరి 02

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల లో మళ్లీ విజయం తమదేనని ఆప్ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ అన్నారు. ఆప్ చారిత్రాత్మక విజయం దిశగా దూసుకెళు తుండగా.. బీజేపీ పరిస్థితి రోజురోజుకు దిగజారిపోయిందని ఎద్దేవా చేశారు. ఓటమి భయంతో బీజేపీ నేతలు ఢిల్లీలో గూండాయిజం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలపై దాడులు చేస్తున్న బీజేపీ శ్రేణులపై చర్యలు తీసుకోకుండా పోలీసులకు ఆదేశాలు వెళ్లాయని కేజ్రీవాల్ విమర్శించారు.

## ఇది చారిత్రాత్మక విజయం..

### గొంగడి త్రిషకు ప్రత్యేక అభినందనలు : కేటీఆర్

హైదరాబాద్ తెలంగాణ వీణ ఫిబ్రవరి 02



టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌లో దక్షిణా ఫ్రికాపై ఘన విజయం సాధించిన టీమిండియా అండర్-19 వుమెన్స్ జట్టుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు తెలిపారు. ఇది చారిత్రాత్మక విజయం అని కొనియాడారు. భారత్‌కు చెందిన అండర్-19 వుమెన్స్ జట్టు.. టీ20 వరల్డ్ కప్‌ను కైవసం చేసుకోవడం మనల్ని గర్వపడేలా చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు. టీమిండియా వుమెన్స్ జట్టుకు భవిష్యత్‌లో ఉజ్వల భవిష్యత్ ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష అద్భుతంగా రాణించిందని ప్రశంసించారు. టీమిండియా గెలుపునకు ఎంతో సహకారం అందించిన త్రిషకు ప్రత్యేక అభినందనలు చెప్పారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌ను గెలుచుకున్న త్రిష మ్యాచ్‌ను ముందుండి నడిపించి విజయ తీరాలకు చేర్చారని కేటీఆర్ ప్రశంసించారు.

Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## కండ బలమేల బుద్ధిబలం చాలదా?

కేసీఆర్ నిలబడుతడు కలబడుతడు రేవంత్ నువ్వు మాట మీద నిలబడు బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నేత కేసీఆర్ బయటకు రావాలంటూ చాలాసార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా ఇతర కాంగ్రెస్ నాయకులు అనేకసార్లు చెప్పారు. తీరా కేసీఆర్ బయటకు వస్తే ఆ పార్టీ నాయకులు, ప్రభుత్వ పెద్దల గుండెల్లో గుబులు మొదలైంది. రెండు రోజుల కిందట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయాలని, తెలంగాణను రక్షించేది గులాబీ జెండానే అని కార్యకర్తలను ఉత్సాహపరిచేలా ప్రసంగించారు. ఈ వ్యాఖ్యలను తట్టుకోలేని ముఖ్యమంత్రి అధికారిక కార్యక్రమంలోనే కేసీఆర్‌పై దూషణకు దిగారు. కేసీఆర్ వయసును, ఆయనకు జరిగిన ప్రమాదాన్ని, అయిన గాయాన్ని అవహేళన చేసేలా మాట్లాడారు. కట్టె లేకుండా సరిగ్గా నిలబడాలని దురహంకారంతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆంబోతుల్లాగా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. పద్నాలుగేండ్లు పోరాడి తెలంగాణ రాష్ట్రం తెచ్చిన కేసీఆర్, పదేండ్ల పాటు ముఖ్యమంత్రిగా చేసిన సేవలు, ఆయన వయసు, శారీరక స్థితిపై ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్‌రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేయటం తెలంగాణ సమాజాన్ని నివ్వెరపర్చాయి. కేసీఆర్ దురదృష్టవశాత్తు ఒక ప్రమాదంలో గాయపడ్డారు. దాన్ని కూడా రాజకీయ విమర్శలకు ఉపయోగించుకోవాలన్న రేవంత్‌రెడ్డి సంకుచిత మనస్తత్వాన్ని కచ్చితంగా నిరసించాల్సిందే. స్టీఫెన్ హాకింగ్ లాంటి వ్యక్తులు తమలోని లోపాలను అధిగమించి ఎన్నో విజయాలు సాధించారు. 21 ఏండ్ల వయసులోనే తీవ్ర శారీరక సమస్యలు ఎదుర్కొన్న ఆయన బ్లాక్‌హోల్ లాంటి అంతుచిక్కని సిద్ధాంతాలను వివరించారన్న విషయం రేవంత్‌రెడ్డి లాంటి వాళ్లకు తెలిసి ఉండదు. ఎన్నో సమస్యలను ఎదుర్కొన్న నెల్సన్ మండేలా లాంటివాళ్లు దివ్యాంగుల హక్కుల కోసం పోరాడి నోబెల్ శాంతి బహుమతి పొందారు. ఒక వ్యక్తి విజయాలు సాధించటానికి తనదైన రంగంలో కృషి చేయటానికి శారీరక సమస్యలు అడ్డం కావన్న విషయాన్ని రేవంత్ రెడ్డి లాంటి సంకుచిత వ్యక్తులు గుర్తుంచుకోవాలి. ముందు కట్టె సాయంతో నిల్చోవాలని సూచన చేసిన రేవంత్ రెడ్డికి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ఏ మాత్రం లేదు. పద్నాలుగేండ్లు ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించాలని కోరుకొని ఏ మాత్రం హింస లేకుండా రాష్ట్రాన్ని తీసుకువచ్చిన వ్యక్తి కేసీఆర్. టీడీపీలో ఉన్నప్పుడు కండబలం, ధనబలంతో విర్రవీగిన రేవంత్‌రెడ్డి, కరీంనగర్ సభకు తుపాకీని తీసుకువెళ్లారు. ఓటుకు నోటు కేసులో ఒక ఎమ్మెల్సీని కొనటానికి కోట్ల రూపాయలు మోసుకెళ్లారు. ఇలాంటి అక్రమాలు, అవినీతి పనులు చేయటానికి శారీరక శక్తి సామర్థ్యాలు అవసరమేమో కానీ, ఒక సిద్ధాంతాన్ని, భావజాలాన్ని, కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చటానికి కండబలం ఎందుకు, బుద్ధి బలం ఉంటే చాలదా? అంతెందుకు తెలంగాణ నుంచి జాతీయస్థాయికి ఎదిగిన జైపాల్‌రెడ్డి లాంటి నాయకులు తాము చేపట్టిన పదవులకు వన్నె తీసుకువచ్చారు. కార్పొరేట్ కంపెనీల ఒత్తిడికి తలొగ్గకుండా ప్రజా ప్రయోజనాలే పరమావధిగా పనిచేశారు. మృదుస్వభావి, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి గుర్తించకపోవచ్చు. కానీ, తెలంగాణ సమాజం ఆయన చేసిన కృషిని మరిచిపోదు. ఆయనకు ఉన్న శారీరక లోపాన్ని సవాలుగా తీసుకొని పల్లె నుంచి ఢిల్లీ వరకూ ఒక మంచి రాజకీయ నాయకుడిగా ఎదిగారు జైపాల్‌రెడ్డి. 18 నెలల వయసులోనే పోలియో లాంటి మహమ్మారిని ఎదుర్కొని కూడా ఆయన ఏ మాత్రం చలించలేదు. ఇది ఆయన రాజకీయ జీవన ఆరోహణకు ఎన్నడూ అవరోధం కాలేకపోయింది. అసలు ఉత్తమ పార్లమెంటేరియన్‌గా దక్షిణాది నుంచి ఎన్నికైన తొలి ఎంపీ జైపాల్‌రెడ్డి. రేవంత్ రెడ్డికి ప్రపంచ విషయాల మీద అవగాహన లేకపోయినా పర్లేదు కనీసం ఆయన తన కుటుంబంలో నుంచే శారీరక లోపాలను ఎదురించి గొప్పనేతగా మారిన జైపాల్ రెడ్డి గురించి విస్మరించినట్టు కనిపిస్తున్నది. కమ్యూనిస్టు పార్టీకి చెందిన డి.రాజా వినికిడి సమస్య ఉన్నప్పటికి దేశంలోనే అగ్రగామి కమ్యూనిస్టుగా తనను తాను మలుచుకున్నారు. సుమిత్రా మహాజన్ లాంటి వాళ్లకు కంటి చూపులో ఇబ్బంది ఉన్నప్పటికీ స్పీకర్‌గా తన వంతు పాత్ర పోషించారు. ఉత్తరప్రదేశ్ నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించిన శ్యామ్ చరణ్ గుప్తా స్థానిక సమస్యలపై అనేక పోరాటాలు చేశారు. ఒడిశా ముఖ్యమంత్రిగా పనిచేసిన నందిని సత్పతి శుక్లాల సమస్యతో పోరాడి మరీ గొప్ప పాలన అందించారు. సుమారు పదేండ్ల పాటు చక్రాల కుర్చీలోనే ఉండి తమిళనాడు ముఖ్యమంత్రిగా పనిచేశారు కరుణానిధి. అసలు ఇలా చెప్పుకొంటూ పోతే ప్రతీరంగంలోనూ దివ్యాంగులు, శారీరక సమస్యలు ఉన్నవాళ్లు ఎన్నో విజయాలు సాధించారు. ఇలా తెలంగాణలోనూ, దేశంలోనూ చాలామంది శారీరక లోపాలను ఎదిరించి, నిలిచి, గెలిచారు. వాళ్లందరిని ముఖ్యమంత్రి తన మాటలతో అవమానించారు. తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలపై నిలబడని రేవంత్‌రెడ్డి మిగతావాళ్లు నిలబడినప్పుడు మాత్రమే మాట్లాడాలనటం విడ్డూరం. ముఖ్యమంత్రి పదవి స్థాయి మరిచి రేవంత్ ఇలాంటి వ్యాఖ్యలు చేయటాన్ని పౌర సమాజం తప్పక ఖండించాలి. బాధ్యతాయుత పదవిలో ఉన్న ఆయన దివ్యాంగులకు, అల్పసంఖ్యాక వర్గాలకు తోడ్పాటు అందించాల్సింది పోయి, ఓ వ్యక్తికి ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనను రాజకీయ విమర్శలకు వాడుకోవటం తెలంగాణ సమాజానికి మంచిది

మొదటి పేజీ తరువాయి

## మళ్లీ మాదే విజయం..

ఢిల్లీలో ఈ విధమైన ఎన్నికలను ప్రజలు ఇంతకుముందు ఎప్పుడూ చూడలేదని కేజ్రీవాల్ అన్నారు. బీజేపీ గూండాయిజానికి వ్యతిరేకంగా అందరం ఏకం కావాల్సిన అవసరం ఉందని ఢిల్లీ ప్రజలకు పిలుపునిచ్చారు. బీజేపీ గూండాయిజాన్ని దేశం దృష్టికి తెచ్చేందుకు ప్రత్యేక హ్యాష్‌ట్యాగ్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ లేదా అధికార యంత్రాంగం దాడులు చేసినా, వేధింపులకు గురిచేసినా ఈ హ్యాష్‌ట్యాగ్ ద్వారా సమాచారం ఇవ్వాలని కేజ్రీవాల్ కోరారు. మీకు జరగకపోయినా ఏదైనా ఘటన మీ దృష్టికి వస్తే 'అమిత్ షా గుండాగిరి హ్యాష్‌ట్యాగ్'ను వాడి తమకు సమాచారం ఇవ్వాలని కేజ్రీవాల్ సూచించారు. పోలీసులు మీతో తప్పుగా వ్యవహరించినా, అధికారులు లేదా బీజేపీ నేతలు మిమ్మల్ని వేధింపులకు గురిచేసినా హ్యాష్‌ట్యాగ్ ద్వారా తెలియజేయాలన్నారు. అమిత్‌షా ఢిల్లీ ప్రజలపై ఏ విధంగా గూండాగిరి చేస్తున్నరో దేశం మొత్తం చూస్తున్నదని వ్యాఖ్యానించారు. బీజేపీ మనలను భయపెట్టడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా మనం బెదరవద్దని సూచించారు. అంతేగాక, ఢిల్లీ ఎన్నికలకు ముందు మురికివాడల్లో నివసించే, ఆర్థికంగా బలహీనులైన వర్గాల వారి ఓటు హక్కును తొలగించడానికి పెద్ద కుట్ర జరుగుతోందని అర్వింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. అంతేకాదు సర్వెంట్ క్వార్టర్స్, ధోబీ ఘాట్లు, మురికివాడల్లో నివసించేవారి నుంచి తనకు చాలా కాల్స్ వస్తున్నాయని, ఓటర్లకు రూ.3000 చొప్పున ఇస్తున్నారని ఆయన అన్నారు.

మొదటి పేజీ తరువాయి

## 4న క్యాబినెట్ ముందుకు కులగణన నివేదిక

ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉపాధి తదితర అంశాలపై సమగ్ర అధ్యయనం జరిగిందని, సర్వేను అడ్డుకోవాలని కొందరు ప్రయత్నించినా అధికారులు విజయవంతంగా పూర్తిచేశారని తెలిపారు. ఈ నెల 4న కులగణన నివేదికను రాష్ట్ర క్యాబినెట్ ముందు పెడుతామని, క్యాబినెట్‌లో చర్చించిన అనంతరం అసెంబ్లీలో ప్రవేపెడుతామని మంత్రి ఉత్తమ్ చెప్పారు. సమాజంలో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అన్నారు. మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, దామోదర రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

### సర్వేలోని ముఖ్యమైన అంశాలు

రాష్ట్రంలోని 3,54,77,554 మంది వివరాలను ఈ సర్వే ద్వారా నమోదు చేశారు. మొత్తంగా 1,12,15,131 కుటుంబాల వివరాలు సర్వేలో ఉన్నాయి.

కులగణన సర్వేలో పాల్గొన్న మొత్తం జనాభా 96.90 శాతం, సర్వేలో పాల్గొనని జనాభా 3.10 శాతం.

సర్వే ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ జనాభా 17.43 శాతం, ఎస్టీ జనాభా 10.45 శాతం, బీసీ జనాభా 46.25 శాతం.

ముస్లిం మైనారిటీల్లో బీసీ జనాభా 10.08 శాతం. ముస్లిం మైనారిటీ బీసీలు సహా మొత్తం బీసీల జనాభా 56.33 శాతం.

రాష్ట్రంలో ఓసీ జనాభా 15.79 శాతం. ముస్లిం మైనారిటీల్లో ఓసీ జనాభా 2.48 శాతం.

రాష్ట్రంలో మొత్తం ముస్లిం మైనారిటీ జనాభా 12.56 శాతం.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

### మరో ఇద్దరికి తీవ్రగాయాలు

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 2 :**



రోడ్డు ప్రమాదంలో ఒక నిండు ప్రాణాన్ని బలిగొనగా స్నేహితులను దూరం చేసింది. ఈ హృదయ విదారక సంఘటన శామీర్పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం వివరాలు... మూడుచింతలపల్లి మండలం కేశవరం గ్రామానికి బన్నీయాదవ్(21), మణిదీప్, మధులు చిన్ననాటి స్నేహితులు. గత కొన్ని రోజులుగా తుర్కపల్లి పారిశ్రామిక వాడలోనీ కంపెనీలో రోజువారి కూలిగా బన్నీ, మణిదీపులు పని చేస్తున్నారు. పనికి వచ్చివెళ్లెందుకు ఇద్దరు పల్సర్ 220 బైక్ను కొనుగోలు చేశారు. ఆదివారం సెలవ రోజు కావడంతో ముగ్గురు కలసి మణిదీప్ బైక్పై మూడుచింతలపల్లి మండల కేంద్రానికి వెళ్లి తిరిగి కేశవరానికి వస్తున్నారు. మణిదీప్ బైక్ను బన్నీయాదవ్ నడుపుతున్న క్రమంలో త్రిపుల్ రైడింగ్ చేస్తున్న వీరి బైక్ గ్రామ శివారు ప్రాంతంలోని మూలమలుపు వద్ద ఒక్కసారిగా ప్రమాదవ శాత్తు క్రింద పడిందో ? రోడ్డు ప్రమాదంలో క్రింద పడిపోయారో ? తెలియదు. ఈ ప్రమాదంలో బన్సీయాదవ్ తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. మధుకు రెండు కాళ్ళు విరిగిపోగా మణిదీప్ శరీర భాగాలకు తీవ్రగాయాలు చికిత్స నిమిత్తం వారిని ఆర్విఎం ఆస్పత్రికి తరలించిన పోలీసులు సంఘటన స్థలం శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ప్రమాదానికి కారణాలు ఇంకతెలియరాలేదు. రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందగా మరో ఇద్దరికి గాయాలైన సంఘటన విషయం దావనంలో పాకడంతో ఊరుఊరంగా తరలివచ్చారు.

మొదటి పేజీ తరువాయి

## భేషజాలకు పోకుండా హైడ్రా దుకాణం బంద్ చేయండి : హరీశ్‌రావు

### మరి కూలగొట్టిన ఇండ్ల సంగతి ఏంది..?

హైడ్రా పెట్టి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశావు. విదేశాల్లో ఉన్న వారు ఇక్కడ ఇండ్లు కొనుగోలు చేసేందుకు ముందుకు రావడం లేదు. ఎందుకంటే హైడ్రాకు భయపడుతున్నారు. పెట్టుబడులు పెట్టేందుకు కూడా భయపడుతున్నారు. వేణుగోపాల్ రెడ్డి లాంటి చిన్న బిల్డర్లు.. ప్రభుత్వాన్ని గ్రాంట్, అప్పు అడగకుండా తాము బతుకుతూ పది మందిని బతికిస్తున్నారు. హైడ్రా పేరుతో పర్మిషన్లు ఉన్న ఇండ్లను కూలగొడితివి. కోర్టు మొట్టికాయలు వేయడంతో పర్మిషన్ల ఇండ్ల జోలికి వెళ్లడం లేదు అని ప్రకటన చేస్తివి. మరి కూలగొట్టిన ఇండ్ల సంగతి ఏంది..? అని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు.

### బిల్డర్లలో పాజిటివిటి లోపించింది..

మూసీ పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టే ప్రయత్నం చేస్తివి. ఆగమాగం, అనాలోచిత నిర్ణయాల వల్ల హైదరాబాద్‌లోని బిల్డర్లలో పాజిటివిటి లోపించింది. రియల్ ఎస్టేట్ ఆగమాగమైపోయింది. రేవంత్ నిర్ణయాల వల్ల పిల్లల చదువులకు, పెళ్లిళ్లకు భూములు అమ్ముదామంటే కూడా అమ్ముడుపోతలేవు. కేసీఆర్ పాలనలో విదేశాల నుంచే కాకుండా ఉత్తర భారతదేశం వారు పెట్టుబడులు పెట్టారు. ఇప్పుడు హైదరాబాద్ నుంచి పెట్టుబడిదారులు వెళు_న్నారు అని హరీశ్‌రావు తెలిపారు.

### మరే బిల్డర్‌కు ఇలాంటి సమస్య రాకూడదు..

బిల్డర్స్ అసోసియేషన్స్ వేణుగోపాల్ రెడ్డి కుటుంబానికి అండగా నిలవాలి. మరే బిల్డర్‌కు ఇలాంటి సమస్య రాకూడదు. రేవంత్ రెడ్డి ఆత్మవిమర్శ చేసుకుని, రెడ్డి కుటుంబాన్ని పరామర్శించాలి. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో అర్థం చేసుకుని, పరిస్థితిని చక్కదిద్దాలి. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీలో ఎందుకు అనుమతులు ఆలస్యం అవుతున్నాయి. అధికారుల వేధింపులు ఎక్కువై పోయాయి. ముఖ్యమంత్రిగా, మున్సిపాల్ మంత్రిగా రేవంత్ రెడ్డినే చొరవచూపాలి అని హరీశ్‌రావు సూచించారు.

### పదవులు శాశ్వతం కాదు.. ప్రజల ప్రాణాలు ముఖ్యం..

రాజకీయాలు, పదవులు శాశ్వతం కాదు.. ప్రజల ప్రాణాలు ముఖ్యం. వేణుగోపాల్ రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. రియల్ ఎస్టేట్ రంగం పూర్వవైభవం పొందే విధంగా ప్రభుత్వం చొరవచూపాలి. ఆయన కుటుంబ సభ్యుల మాటలు వింటుంటే.. మూడు నాలుగు నెలల నుంచి ఎంతో క్షోభ అనుభవించినట్లు తెలుస్తుంది. ఎల్ఐసీలో ఉన్న రూ. 18 లక్షలు తీసుకొచ్చి అప్పులు కట్టి చనిపోయాడు. ఒక నిజాయితీ పరుడు. ఆత్మగౌరవం కలిగిన వాడు కనుక అవమానం పాలు కావొద్దు అని అప్పుల వారికి అప్పులు కట్టి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్య పరిష్కారం కాదు.. కుటుంబ సభ్యులను బాధ పెడుతాయి.. ధైర్యంగా ఎదుర్కోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాల వల్లే చివరకు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది. ఆ కుటుంబానికి అండగా నిలబడి పార్టీ తరపున సహాయం అందిస్తాం. అసోసియేషన్లు ముందుకు వచ్చి కుటుంబాన్ని ఆదుకోవాలి అని హరీశ్‌రావు కోరారు.

మొదటి పేజీ తరువాయి

## ఇది భారత బడ్జెట్టా, లేక బీహార్ బడ్జెట్టా? : ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

బీహార్ లో ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనుండడంతో, ఆ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్ లో అత్యధిక కేటాయింపులు చేశారని బీజేపీపై విపక్ష కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో, తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా తీవ్ర స్థాయిలో స్పందించారు. ఇది భారత బడ్జెట్టా లేక బీహార్ బడ్జెట్టా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు ఒక్క ప్రాజెక్టు కూడా ఇవ్వరా? అని మండిపడ్డారు. మెట్రో రైలు విస్తరణ అంశంపై కిషన్ రెడ్డికి బాధ్యత లేదా? అని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. ఇటీవల పసుపు బోర్డు ప్రకటించారని, కానీ బడ్జెట్ లో దానికి సంబంధించి ఎలాంటి నిధులు ప్రకటించలేదని విమర్శించారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం

### : మేడ్చల్ ఏఎంసి చైర్మన్ నర్సింహులు యాదవ్

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 2 :**



కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మీడియా తో అయన మాట్లాడుతూ ఎన్నికలు జరిగే రాష్ట్రాలకే %చీణూ% భాగస్వామ్య రాష్ట్రాలకే నిధులు కేటాయించారని ఆరోపించారు. కేంద్ర జీడీపీలో తెలంగాణ రాష్ట్రం వాటా 5 శాతం ఉన్నా నిధులు మాత్రం కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. పన్నుల రూపంలో రూ.26 వేలకోట్లు కేంద్రానికి వెళ్లినా రాజకీయ కారణాలతోనే తెలంగాణ పై చిన్నచూపన్నారు. 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచి అందులో ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్నా కూడా తెలంగాణకు అన్యాయం జరిగిందని, తెలంగాణ ప్రజలకు మోదీ సర్కార్ ద్రోహం చేసిందని ధ్వాజమెత్తరు. కేంద్రం తెలంగాణకు బడ్జెట్ కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం చేయడం సరైన విధానం కాదన్నారు.

## కులగణన సర్వే దేశానికి ఆదర్శం..

### బీసీలకు కాంగ్రెస్ తోనే సాధ్యం

### చనగాని దయాకర్ టీపీసీసీ అధికార ప్రతినిధి

**తెలంగాణా వీణా హైదరాబాద్**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బీసీ కులగణన చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కులగణన చేసింది. రానున్న ఎన్నికల్లో బీసీ కులాలకు పెద్ద పీట ఉంటదనిబీసీ కులగణన పారదర్శంగా జరిగిందని టి పి సి సి అధికార ప్రతినిధి దయకర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ లకు న్యాయం చేయడానికి కృషి చేస్తున్నారని. అన్ని కులా లకు న్యాయం జరుగుతుందని. ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన సర్వే చేసిందని. ఎక్కడ లోపాలు లేకుండా చేసిందన్నరు. 96 శాతం సర్వే లో పాల్గొన్నరని. బీసీ లకు అవకాశాలు ఇవ్వని పార్టీలు ఇవాళ బీజేపీ పార్ట్ లకు బీసీ ల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికాల్లో బీసీ లకు మంచి అవకాశాలు రాబోతున్నాయని. రాహుల్ గాంధీ బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేస్తున్నారన్నరు. కాంగ్రెస్ పార్టీ బీసీ లకు అవకాశాలు కలిపించిందని. కులగణన పై విష ప్రచారాలు తిప్పి కొడుతాం.. అన్నారు. కులగణన లో ఎక్కడ లోపాలు జరగలేదన్నారు. బీసీ లు కాంగ్రెస్ తోనే చాటి చెప్పుతాం.. అని మీడియా తొ వివరించారు.



తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# జనరల్

## మాజీ ఎంబీసీ చైర్మన్ శ్రీ తాడూరి శ్రీనివాస్ వేడుకలు..

**తెలంగాణ వీణ/నాచారం:**


మాజీ ఎంబీసీ చైర్మన్ శ్రీ తాడూరి శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకొని వారిని శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,రాష్ట్ర బీసీ నాయకులు సదానందం,జిల్లా ఓబీసీ కార్యదర్శి బిరాధర్ హనుమంత్, సినియర్ నాయకులు రాజిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, గంధమల్ల గోపి, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులవాని తదితరులు పాల్గొనడం జరిగింది.



## నాచారం లో ఘనంగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు, నాచారం డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు మల్లెల నర్సింగ్ రావు జన్మదిన వేడుకలు..

**తెలంగాణ వీణ/నాచారం:**

బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు, నాచారం డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు మల్లెల నర్సింగ్ రావు జన్మదినం సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలియచేసిన జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, జిల్లా ఓబీసీ కార్యదర్శి బిరాధర్ హనుమంత్, జిల్లా కౌన్సిల్ మెంబర్ చంద్రమౌళి, సినియర్ నాయకులు రాజిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, గంధమల్ల గోపి, మోరా నరసింహారెడ్డి, రమేష్, సురేందర్,నవీన్ చింటూ, వేణుగోపాల్, వినోద్ జాదవ్, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులవాని తదితరులు పాల్గొన్నారు.



## జాబిలమ్మ పుస్తక రచయితకు ఘన సన్మానం

**తెలంగాణ వీణ/తార్నాక:**

ఉస్మానియా యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగం. పూర్వ విద్యార్థి విత్తనాల సుధాకర్ రచించిన జాబిలమ్మ కవితా సంపుటి పుస్తకాన్ని ఆదివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జాబిలమ్మ పుస్తకంలోని కవితలపై ప్రశంసలు కురిపించారు. కవి, రచయిత సుధాకర్ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆశా భాను కంప్యూటర్ సిస్టమ్స్ డైరెక్టర్ శాంతపు రావు, సైంటిస్టు కూచిపూడి శ్రీనివాస్, బుచ్చి సురేష్. శ్యామసుందర్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ వెంకట్, రామ్ ప్రసాద్, కృష్ణప్రసాద్, సతీష్బాబు, వేమూరి విజయ్ తదితరులున్నారు.








## నాచారం ఎం ఆర్ పి ఎస్ లక్ష డప్పుల కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్..


**తెలంగాణ వీణ/నాచారం:**

07వ తేదీన జరగనున్న ఎం ఆర్ పి ఎస్ లక్ష డప్పుల కార్యక్రమంలో భాగంగా నాచారం డివిజన్ పరిధిలో జరిగిన డప్పు కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్. తమ పూర్తి మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.హైదరాబాదులో జరగబోయే లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమం పద్మశ్రీ, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరగనుంది.మద్దతుగా నాచారంలో ఉన్న దళిత సంఘాలు అందరం కలిసి డప్పు సౌండ్ లతో వాడవాడకి దరువేస్తూ పాదయాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో దళిత సంఘాల నాయకులు విద్యార్థి సంఘ నాయకులు అందరం పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.



## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణాకు తీరని అన్యాయం. మండల ఉపాధ్యక్షులు తరే మనోహర్

**రుద్రంగి 2ఫిబ్రవరి (తెలంగాణ వీణ)**



-కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు తరే మనోహర్ అన్నారు.నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు, ఎన్డీఏ భాగస్వామ్య రాష్ట్రాలకు దక్కాయని చెప్పారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఈ బడ్జెట్లో గుండు సున్నా చూపెట్టారని తెలిపారు. మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని విమర్శించారు.బీహార్, ఢిల్లీ, ఏపీ, గుజరాత్‌లకు మాత్రమే ప్రాధాన్యతనివ్వడం కక్ష సాధింపు కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి కేటాయింపులు పెంచకుండా,గత బడ్జెట్ లో కేటాయించిన దాని కంటే మరింత తక్కువ కేటాయింపులు చేసిందని, ఆరోపించారు.కార్పోరేట్లు,బడా కాంట్రాక్టర్లు, ధనవంతుల ప్రయోజనాలకు లబ్ధి చేకూర్చే రంగాల్లో మాత్రం గణనీయమైన కేటాయింపులు చేశారని ఆరోపించారు.

## ఓయూ లో తెలంగాణ వికలాంగుల హక్కుల సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు..

**తెలంగాణ వీణ/ఓయూ:**

దివ్యంగులకు ఉన్నత విద్య అడ్మిషన్లలో 3 శాతం నుండి 5 శాతం పెంచి జీవోను అమలుపరిచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరుద్యోగ దివ్యాంగ సంఘం అధ్యక్షుడు సుమన్,అన్ని దివ్యాంగ సంఘాలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద నిరుద్యోగ దివ్యాంగ సంఘం ,తెలంగాణ వికలాంగుల హక్కుల సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా నిరుద్యోగ దివ్యాంగ సంఘం అధ్యక్షుడు సుమన్ జనరల్ సెక్రటరీ వీరేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం గత పది సంవత్సరాల నుండి ఈ జీవో గురించి శాంతియుతంగా వినతి పత్రాలు అందించిన అమలుపరచలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ జీవో అమలు చేయడం చాలా సంతోషం అన్నారు. అన్ని డిపార్ట్మెంట్లలో , అన్ని యూనివర్సిటీలలో బ్యాక్లాక్ ఉద్యోగాలు శారీరక వికలాంగుల రోస్టర్ పాయింట్ 10 లోపల మార్చాలని, దివ్యాంగుల అట్రాసిటీ సెక్షన్ 92ను అమలు చేయాలని కోరారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించినట్లయితే తమ కాళ్లపై తాము నిలబడుతామని తెలిపారు.





## హరిహర త్రిశక్తి క్షేత్రంలో 12వ వార్షికోత్సవాలు





**తెలంగాణ వీణ వలిగొండ మండలం ఫిబ్రవరి 02**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంసహస్ర శ్రీ యాగసహిత 12వ వార్షిక బ్రాహ్మోత్సవం సందర్భముగా 2025 ఫిబ్రవరి 2 ఆదివారం రోజున, శ్రీ పంచమి, శ్రీమాత పదార్చనఉదయం 6.00 గం౦ఎలకు గురుప్రార్ధన, దీక్షా గ్రహణం, ఋత్విక్ వరణం, పంచగవ్య ప్రాశన, మాతృకా స్థాపన, వాస్తుపర్యగ్నికరణం, యాగశాలా సంస్కారం, యాగశాలా ప్రవేశం, సోడశస్తంభస్థాపన, కర్మరీ స్థాపన, వాస్తు, నవగ్రహ, యోగినీ, క్షేత్రపాలక, సర్వతోభద్ర, లింగతోభద్ర, సుదర్శన, శ్రీచక్ర యంత్ర మంటప ఆరాధన. అగ్నిప్రతిష్ట, ప్రధాన కలశ స్థాపన, శ్రీయాగ ఆరంభం, సరస్వతీ హోమం, హారతి, తీర్థప్రసాద వితరణఉదయం 9.00 గం౦ఎలకు శ్రీమాత పదార్చన ప్రారంభం 300 మంది సువాసినులకు షోడశోపచార పూజ, వారిచే లలితా సహస్రము, లలిత త్రిశతి,ఖడ్గమాలు.పారాయణము12.0లకు సువాసినులకు పంచోపచార సేవ (నృత్యము, సంగీతము,వాయిద్యము, కోలాటము,వేదపఠనము)సాయంత్రం 5.30 గం౦ఎలకు శ్రీమహాసరస్వతీ అమ్మవారికి తెల్ల కలువలతో అర్చన, భేరీ పూజ, భేరి తాడనం, ప్రదోష కాలార్చన, చతుషష్టి పూజ, వేదస్వస్తి, రాజోపచారములు, హారతి, మంత్రపుష్పం, ఏకాంతసేవ తీర్థప్రసాద వితరణ

## సమాజంలో స్వార్థం లేని వాళ్ళు కవులు





**ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఐలయ్య**

**మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నర్సింలు**

**తెలంగాణ వీణ ఆలేరు ఫిబ్రవరి 2**

సమాజంలో నిజంగా స్వార్థం లేని వాళ్ళు అంటే కవులు కళాకారులని ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నర్సింహులు, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, కుడుదుల నాగేష్ అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఏఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో డాక్టర్ లింగంపల్లి రామచంద్రం వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రామచంద్రామృతం ఆవిష్కరణ సభలో వారు పాల్గొని మాట్లాడుతూ లింగంపల్లి రామచంద్రన్ ను యువ కవులు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తన కవిత్వాలతో ఎంతోమందిని కవిత్వాలు వైపు మళ్లించిన ఆయన కవిత్వాల గొప్పతనాన్ని వివరించారు. రామచంద్రయ్య సార్ నిండు నూరేళ్లు జీవించి మరో వందమంది యువకులకు తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, పోరెడ్డి రంగయ్య, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, దూసరి మురళి, మైదం రంగయ్య, పులగం యాద్ రెడ్డి, లగ్గాని మురళి, కోల లింగం, కిష్టయ్య, బుగ్గ నరేష్, సైదాపురం సురేష్, పిక్క గణేష్, బండ శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు



# యుజిసి మార్గదర్శకాలను రద్దు చేయాలి,కేంద్రప్రభుత్వం విద్యారంగానికి తక్కువ బడ్జెట్ కేటాయించడం సిగ్గుచేటు.

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజనీకాంత్**

**కరీంనగర్ తెలంగాణ వీణ**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ మహాసభలి ఆర్ట్స్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరించి ప్రారంభించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజినీకాంత్ మరియు జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్లి హాజరయ్యారు..ఈ సందర్భంగా లిఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజనీకాంత్లి మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొస్తున్న యుజిసి మార్గదర్శకాలను రద్దు చేయాలని ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని వారు అన్నారు. దేశవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలు అభివృద్ధి లో వెనుకబడుతున్నాయి.సరిపడా నిధులు లేక అరకొర నిధులతో కాలాన్ని వెళ్ల దీసే పరిస్థితి నెలకొందని, దీనికి ప్రధాన కారణం బడ్జెట్ లో యూనివర్సిటీలకు నిధులు ఇవ్వకపోవడం . మరియు దేశంలో ఇటు రాష్ట్రంలో విద్యారంగ పరిస్థితి చాలా దారుణంగా తయరయిందని సరైన సమయానికి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాక విద్యార్థులు చదువులకు దూరమయ్యే పరిస్థితి నెలకొంది కానీ ఇటు రాష్ట్ర ప్రభుత్వం అంటి అంటున్నట్టుగా ఉండడం విద్యార్థులకు ప్రత్యక్షంగా అన్యాయం చేసినట్టే వారు అన్నారు. యు జి సి మార్గ దర్శకలను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని దానిద్వారా యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బ తినే పరిస్థితి ఏర్పడుతుంది .విద్యారంగం కార్పొరేట్ మయమై ప్రైవేటై జేషన్ అవుతుంది,పెద విద్యార్థులకు చదువు అందని పరిస్థితి




ఏర్పడుతుంది కావున విద్యార్థుల సమస్యలను మరియు విద్యారంగ సమస్యలను తక్షణమే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పరిష్కారం చేయాలని కోరారు. అనంతరం లిఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ కమిటీ 21 మందితో ఎన్నుకోవడం జరిగింది, నూతన అధ్యక్ష ,కార్యదర్శులుగా చిట్యాల రాజు,ఇందురి రాకేష్ ఎన్నికయ్యారులి నూతన ఉపాధ్యక్షులుగా అరుణ్ ,మహేష్,రంజిత్ ,నవీన్,భార్గవి, కళ్యాణి,సహాయ కార్యదర్శులుగా భీమ్,కృష్ణ,సందీప్,ప్రేమ్,సాయి కుమార్,శంకర్,కమిటీ సభ్యులుగా వినయ్, భాషా,సౌజన్య,ఎన్నికయ్యారు.

# మాజీ డిప్యూటీ మేయర్ దంపతులకు ఘనంగా సన్మానం

**కరీంనగర్ తెలంగాణ వీణ**

నగరంలోని 37 వ డివిజన్ కు చెందిన రాజీవ్ మెమోరియల్ క్లబ్ మరియు 37వ డివిజన్ కు చెందిన డివిజన్ వాసులు ఇటీవల పదవీ విరమణ పొందిన మాజీ డిప్యూటీ మేయర్ చల్ల- స్వరూప రాణి- హరి శంకర్ దంపతులను ఆదివారం డివిజన్లో ఘనంగా సన్మానించారు. గజమాలవేసి, శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించి సన్మానించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ డివిజన్ కు చేసిన సేవలను డివిజన్ వాసులు కొనియాడారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి - హరిశంకర్ మాట్లాడుతూ... నగరంలోని 37వ డివిజన్ అంటే నగరంలో ప్రత్యేక స్థానం ఉండే విధంగా కృషి చేసినట్టు తెలిపారు. అదేవిధంగా రానున్న రోజుల్లో ప్రజల ఆశీర్వాదం కావాలని కోరారు. అదేవిధంగా డివిజన్ కు చెందిన సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే వాటి సమస్య పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.



# మోదీ పాలనలోనే ఆదాయపు పన్నుపై అధిక మినహాయింపు పరిమితులు ఇవ్వబడ్డాయి

**సోషల్ మీడియా కన్వీనర్ సురేష్ చింతకింది**

**తెలంగాణ వీణ మొగుళ్ళ పల్లి:**



పాలనలోనే ఆదాయపు పన్ను పై అత్యంత అధిక మినహాయింపు, పరిమితులు ఇచ్చిన ఘనత ప్రధాన నరేంద్ర మోడీకి దక్కుతుందని భారతీయ జనతా పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ చింతకింది సురేష్ తెలిపారు.మొదటి నుండి మధ్య తరగతి ప్రజల ప్రగతికి పాటుపడిన ఏకైక ప్రధాని మన నరేంద్ర మోదీ మధ్యతరగతి కుటుంబాలు ఎన్నో ఏండ్లుగా ఎదురుచూసిన కల ఈరోజు నెరవేరింది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో రూపొందించిన బడ్జెట్ 2025 - 26తో మధ్యతరగతి కుటుంబాలపై, ఉద్యోగులపై ఉన్న పన్ను భారాన్ని తగ్గించింది. రూ.12 లక్షల వరకు ఆదాయం పై పన్ను మినహాయింపు ప్రకటనతో కొన్ని కోట్ల మంది ప్రజలు సంబరాలు చేసుకోవడానికి కారణమైన ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామనికి ప్రజలందరి తరపున హార్దిక ధన్యవాదాలు..దేశం మొత్తంలో.. 8 కోట్ల మంది పిల్లలకు, కోటి మంది గర్భవతి మహిళలకు మరియు బాలింతలకు, 20 లక్షలకు పైగా కౌమారదశలో ఉన్న ఆడపిల్లలకు పౌష్టికాహారం అందించే విధంగా బడ్జెట్ 2025 - 26 లో అదనపు నిధులు సమకూర్చిన మోదీ సర్కార్. రానున్న 5 సంవత్సరాల్లో ప్రభుత్వ వైద్యశాలల్లో, పాఠశాలల్లో అంతర్జాల సేవలు.. పాఠశాలల్లో ఆధునిక శాస్త్రీయ - సాంకేతిక -వైజ్ఞానిక విద్యను అందించేందుకు అటల్ టింకరింగ్ లాబ్స్ స్థాపనకు శ్రీకారం చుట్టనున్న ప్రధాని మోదీ. మధ్యతరగతి ప్రజలకు, ఉద్యోగులకు ప్రధాని మోదీ శుభవార్త. 2025-26 లో ?12 లక్షల రూపాయల వార్షిక ఆదాయంపై పన్ను రద్దు చేస్తూ బడ్జెట్ సెషన్లో ప్రకటించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# చలో హైదరాబాద్”

**లక్ష డప్పులు - వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం**

**ఎంఆర్పీఎస్ కరీంనగర్ శాఖ పిలుపు...**

**కరీంనగర్ తెలంగాణ వీణ**

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు నిర్వహిస్తున్న చలో హైదరాబాద్, లక్ష డప్పులు - వెయ్యి గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ కరీంనగర్ నగర శాఖ పిలుపునిచ్చింది. ఆదివారం రోజున కరీంనగర్ కారా?నా గడ్డ చౌరస్తాలో 26వ డివిజన్ మాజీ కార్పొరేటర్ నక్క పద్మ కృష్ణ వారి తల్లి దండ్రులు కిఎం శే ఎం నక్క లక్ష్మి-హనుమంతు జ్ఞాపకార్థం తమ వంతుగా 25 డప్పులను ఎమ్మార్పీఎస్ కరీంనగర్ కి అందించే కార్యక్రమం జరిగింది . ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఈనెల హైదరాబాదులో జరగబోయే భారీ ర్యాలీని విజయవంతం చేయాలన్నారు. అలాగే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ కి పద్మశ్రీ రావడం పట్ల శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నో సుదీర్ఘ పోరాటాల ఫలితం, దేశ అత్యున్నత న్యాయస్థానం కూడా ఏబిసిడి వర్గీకరణ జరగాలని తీర్పునిచ్చిందని , ఆ తీర్పు కు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి రాష్ట్రంలో వర్గీకరణ అమలు జరపాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్, ఎంఆర్పీఎస్, ఎంఎస్ఎఫ్ మరియు దళిత నాయకులు బెజ్జంకి అనిల్, దండు అంజయ్య,గోషికి శంకర్, సముద్రాల అజయ్, కమరపు శ్యామ్, దండు వరలక్ష్మి, నక్క లక్ష్మణ్,కొమ్ముల రాజమల్లు, జింక మల్లేశం, దండు మధు, సంపత్తి



# పోచమ్మ తల్లికి చలిభోనం సమర్పించిన మహిళలు

**తెలంగాణ వీణ మల్లాపూర్ ఫిబ్రవరి 02**

మండలంలోని మొగిలిపేట గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారికి చలి భోనం సమర్పించారు. రాత్రి పూట కొత్త బియ్యం , బెల్లంతో కలిపి వండిన అన్నమును తెల్లవారుజామున నైవేద్యం గా పెడతారు. పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా ఎలాంటి రోగాల బారిన పడకుండా క్షేమంగా ఉండాలని స్థానికంగా కొలువై ఉండే గ్రామదేవతలలో ప్రథమురాలైన పోచమ్మ తల్లిని కొలుస్తూ బోనం సమర్పించారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ , బిఆర్ఎస్ లకు అవకాశం ఇస్తే ఏం ఉద్ధరించారు.



**పట్టభద్రుల, టీచర్ల సమస్యల కోసం గెలిచిన ఎమ్మెల్సీలు ఏనాడైనా కొట్లాడారా..? మాట్లాడారా..?**

**పట్టభద్రుల , టీచర్ల సమస్యలు ,317 జీవో కోసం కొట్లాడింది బిజెపి...**

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపికి ఒకసారి అవకాశం ఇవ్వండి.**

**గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొంరయ్య లను గెలిపించండి..**

**కరీంనగర్ ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాలయ ప్రారంభోత్సవ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల స్టేట్ కోఆర్డినేటర్ రామచందర్ రావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్ ల వ్యాఖ్యలు..**

**కరీంనగర్ బ్యూరో తెలంగాణ వీణ**



పట్టభద్రుల , టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో లోగడ గెలిచిన కాంగ్రెస్ , బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఏనాడైనా పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం కొట్లాడారా..? టీచర్స్ సమస్యల కోసం పోరాడారా.? గెలుపు కోసమే ఆ రెండు పార్టీలు ఎప్పుడు ఆరాటపడ్డాయే తప్ప , ఏనాడూ సమస్యల పరిష్కారం కోసం కొట్లాడింది , మాట్లాడింది ఏమీ లేదని , ఆ రెండు పార్టీలకు జరగబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని, బిజెపి అభ్యర్థులకు ఒకసారి అవకాశం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్సీ , ఎమ్మెల్సీ ఎన్నికల స్టేట్ కోఆర్డినేటర్ రామచందర్ రావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదివారం రోజున కరీంనగర్లోని విద్యానగర్ రోడ్ లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థుల కార్యాలయాన్ని ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ జి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ రామ చందర్ రావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్ లు మాట్లాడుతూ గత పది ఏళ్లు రాష్ట్రాన్ని ఏలిన బిఆర్ఎస్ , నేడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్, కాంగ్రెస్ లకు పెద్ద తేడా ఏమీ లేదని , ఆ రెండు పార్టీలకు పట్టభద్రుల , టీచర్ల సమస్యలపై పట్టింపు లేదని , వాళ్లను గోస పెట్టిన చరిత్ర గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఉంటే నేడు కాంగ్రెస్ కూడా అదే బాటలో పయనిస్తుందన్నారు.. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పే అవకాశం వచ్చిందని, పట్టభద్రులు, టీచర్లు జరగబోయే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు సరైన గుణపాఠం చెప్పాలన్నారు. అధికారంలో లేకపోయినా పట్టభద్రుల, టీచర్ల సమస్యల కోసం, జీవో 317 పై కొట్లాడింది బిజెపి యే ననే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పట్టభద్రులకు, టీచర్లకు బిజెపి ఎప్పుడు అండగా ఉంటుందని , శాసనమండలిలో ప్రభుత్వం మీద పోరాటం చేయాలంటే బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. , జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని, టీచర్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ఈ సందర్భంగా కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొ%శీ%రయ్యలు మాట్లాడుతూ సమస్యలపై అవగాహన ఉందని, పరిష్కారం కోసం కొట్లాడే ధైర్యం ఉందని , జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులుగా తమకు అవకాశం ఇవ్వాలని వారు ఈ సందర్భంగా కోరారు.అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల పై బిజెపి ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ ముఖ్య నేతలు , ప్రముఖులు , అభ్యర్థులు హాజరై శ్రేణులకు తగిన దిశా నిర్దేశం చేశారు. ఇట్టి సమావేశంలో మాజీ శాసనసభ్యులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఇంచార్జ్ , ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ , జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు , డి.శంకర్, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు , రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి , బత్తుల లక్ష్మీనారాయణ , కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు , సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, కళ్లెం వాసుదేవ రెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి , మీడియా కన్వీనర్ కట్టకం లోకేష్ , మైనార్టీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్, లతోపాటు రాష్ట్ర, జిల్లా బాధ్యులు, మండలాధ్యక్షులు , వివిధ మోర్చా బాధ్యులు కార్యకర్తలు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చీడపీడల వలన పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి:

**గంపలగూడెం, తెలంగాణ వీణ ప్రతినిధి:**

చీడపీడల( నల్ల నల్లి కీటకం) వలన నష్టపోయిన మామిడి మరియు మిరప తోటల రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం మరియు పంటల బీమా వర్తింపచేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మద్దిరెడ్డి వెంకట్ రెడ్డి, పండ్ల తోటల అధ్యక్షులు చెరకు వీరారెడ్డి లు ప్రభుత్వాన్ని( సంబంధిత అధికారులను) డిమాండ్ చేశారు. అనుముల లంక కనుమూరు తదితర గ్రామాల లో మామిడి, మిరప తోటలను జిల్లా సిపిఎం పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు జి వీరభద్రం, డి భాస్కర్ రెడ్డి, ఆర్ రాజగోపాల్ రెడ్డి, జి నరసింహారావు, రైతులు పాల్గొన్నారు.



## హలో మాదిగ చలో హైదరాబాద్ లక్ష డప్పులు వేల గొంతుకలు పోస్టర్ ఆవిష్కరణ

తెలంగాణ వీణ రుద్రంగి

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దయ్యాల నారాయణ ఆధ్వర్యంలో హలో మాదిగ చలో హైదరాబాద్ లక్ష డప్పులు వేల గొంతుకలు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు వేల గొంతుకలు భారీ సంస్కృతిక ప్రదర్శన ను విజయవంతం చేయాలని మాదిగ మాదిగ ఉప కులాలు అందరు పాల్గొని విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో,సిద్ధాపల్లి మురళి,సింగరపు గంగారాజాం,తర్రే లీగం,సవన పెల్లి శంకర్,దాసరి గంగరాజాం,బొడ్డు మల్లేశం,దయ్యాలా పెద్దులు, కట్కూరి దాసు ,దయ్యాలా రమేష్,అక్కనపెల్లి శ్రీనివాస్,నేరల్ల శ్రీనివాస్,శవానపెల్లి చిన్న రెడ్డి, బోనగిరి లక్ష్మీరాజాం,మనల గంగారెడ్డి,నరేందర్, మల్లయ్య,మునందర్,తదితరులు పాల్గొన్నారు.



## నిర్లక్ష్యంగా ఇంజక్షన్ల్ వేసిన పీఎంపీ/సెప్టిక్ గాయానికి గారైన బాలిక

తెలంగాణ వీణ రుద్రంగి

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రనికి చెందిన ఓ బాలిక అనారోగ్యంతో బాధపడుతుండగా ఆమె తల్లిదండ్రులు ఓ పిఎంపి వైద్యుడి వద్దకు చికిత్స కోసం తీసుకెళ్లగా ఆ వైద్యుడు బాలికకు ఇంజక్షన్ వేసాడు వ్యాధి తగ్గకపోవడంతో మళ్ళీ రెండు ఇంజక్షన్ల్ వేసాడు.పీఎంపీ వైద్యుడు వేసిన మూడు ఇంజక్షన్ల్ వికటించి బాలికకు సెప్టిక్ కావడంతో కోరుట్లలో ఓ ప్రయివేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా ఇంజక్షన్ వికటించి సెప్టిక్ అయిందని సర్జరీ అవసరం అని డాక్టర్లు చెప్పడంతో చేసేదేమీ లేక సర్జరీ చెపిచ్చుకున్న విషయం తాజాగా బయటపడింది ఇట్టి సంఘటనపై స్పందించిన ప్రభుత్వ వైద్యాధికారి వేదచారి మాట్లాడుతూ.

ప్రజలకు ఏవైనా అనారోగ్య సమస్యలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స తీసుకోవాలని సూచించారు. సెప్టిక్ గాయానికి గురైన లంకదాసరి జస్విక కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నామని అలాగే ఇంజక్షన్ వేసిన పిఎంపి క్లినిక్ దగ్గరికి వెళ్ళమని అతను అందుబాటులో లేనని చెప్పడాని అన్నారుఇప్పటివరకు సేకరించిన వివరాలను జిల్లా వైద్యాధికారులకు పంపిస్తామని తెలిపారు....



## గొల్ల కురుమలు అన్ని రంగాలలో ముందుండాలి.

## పశు వైద్య, పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు భూసాని వెంకన్న.

## జిఎంపిఎస్ 2025 డైరీ ఆవిష్కరణ.

తొర్రూరు ఫిబ్రవరి 02 (తెలంగాణ వీణ)

రాజకీయ ఆర్థిక రంగాలతో పాటు అన్ని రంగాలలో గొల్ల కురుమలు ముందుండాలని పశు వైద్య, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు భూసాని వెంకన్న, గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ లు అన్నారు. ఆదివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని జిఎంపిఎస్ కార్యాలయంలో 2025 జిఎంపిఎస్ నూతన డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొల్ల కురుమలు ఐక్యత లోపం వల్లనే రాజకీయ రంగంతోపాటు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గొల్ల కురుమలు అన్ని రంగాలలో ముందుండేలా కృషి చేస్తూ రాజకీయ పదవులను దక్కించుకునేందుకు గొల్ల కురుమలు ఐక్యతగా సమిష్టి కృషి చేయాలని అన్నారు. గొర్రెలు మేకల పెంపకం దారుల సమస్యల కోసం రాష్ట్రంలో అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక సంఘం గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం సంఘం అని అన్నారు. గొల్ల కురుమ యువత ఇప్పటికైనా స్పందించి అన్ని రంగాలలో ముందుండేందుకు ఐక్యతతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రైవేట్ హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వల్లపు అశోక్, జిఎంపిఎస్ నాయకులు కొమ్మనబోయిన యాకయ్య, సర్వి నాగరాజు, భూసాని యశ్వంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పోచమ్మ తల్లికి చలి బోనాలు సమర్పించిన మహిళలు

తెలంగాణ వీణ రుద్రంగి

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో ఆదివారం రోజున గ్రామ దేవత అయినటువంటి పోచమ్మ తల్లి కి మహిళలు పిల్లా పాపలతో కలిసి చలి బోనాలు నెత్తినెట్టుకొని ఆలయానికి వెళ్లి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు, ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం ఆనవాయితీగా మగమాసం సందర్భంగా పోచమ్మ తల్లికి చలి బోనాలు సమర్పించడం జరుగుతుందని అన్నారు. పంటలు సమృద్ధిగా పండాలని పాడి సంపద బాగుండాలని గ్రామాన్ని సుభిక్షంగా చూడాలని గ్రామ దేవతను వెడుకున్నట్టు తెలిపారు.....

## మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ హైదరాబాద్ లక్ష డబ్బులు వేల గొంతులతో

ఇబ్రహీంపట్నం, 02 ఫిబ్రవరి తెలంగాణ వీణ

సంగారెడ్డి జిల్లా, మందకృష్ణ మాదిగా పిలుపుమేరకు ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరుగు లక్ష డప్పుల వేల గొంతులో భారీ సంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతం చేయడం కొరకై మహేశ్వర మండల కేంద్రంలో వాల్ పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గట్ట గళ్ళ ప్రశాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగణేష్ మాదిగ వారు మాట్లాడుతూ మహేశ్వర మండలంలోని అన్ని గ్రామాల నుంచి ఎమ్మార్పీఎస్ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకులందరూ పెద్ద ఎత్తున బయలుదేరి విజయవంతం చేయాలనిపించారు ఈ కార్యక్రమంలో ఎర్ర నవీన్ మాదిగ, జంగయ్య మాదిగ, స్వామి పెండ్యాల బాలరాజ్, స్వామి, అర్జున్, మల్లేష్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



## జాబ్ మేళా లో 60 మంది కి ఉద్యోగాలు పల్లె గోపాల్ గౌడ్

ఇబ్రహీంపట్నం, 02 ఫిబ్రవరి తెలంగాణ వీణ

రంగారెడ్డి జిల్లా, ఆదిబట్ల మున్సిపాలిటీ లో పల్లె గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబ్ మేలలో ఫాక్స్ కాన్ కంపెనీ లో ఉద్యోగ దక్కించుకున్నారు దాదాపు 150 మంది అభ్యర్థులు పాల్గొనగా దీనిలో 60 మందికి పైగా ఉద్యోగాలు సాధించారు. రంగారెడ్డి జిల్లా, కొంగరకలాన్ గ్రామంలో ఉన్న ప్రముఖ ఎలక్ట్రానిక్ ఫాక్స్ కాన్ కంపెనీలో ఉపాధి కల్పించడానికి ఆదివారం రోజున మాజీ కో ఆప్షన్ సభ్యులు పల్లె గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ఫాక్స్ కాన్ కంపెనీ వారి మేనేజ్మెంట్ తో మాట్లాడి నిరుద్యోగ యువతకు ఈ యొక్క జాబ్ మేళా ఏర్పాటు చేశారు ఉద్యోగాలు లేని వారికి నిరుద్యోగులకు గొప్ప అవకాశం కల్పించిన గోపాల్ గౌడ్ విద్యఅర్హత పదవ తరగతి , ఇంటర్మీడియట్ , డిగ్రీ , ఐ టీ ఐ. ఏజ్ లిమిట్ 18 టూ 30 ఇయర్స్ వరకు ఉన్న వారికి అవకాశం కల్పించారు ఈ ఎస్ ఐ. పీఫ్ సౌకర్యం కల్పించి బస్ పికప్ డ్రాపింగ్ తో పాటు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం కలదు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నారూ తదుపరి అబ్దుల్లాపూర్ మెట్ పరిసర ప్రాంతాల్లో జాబ్ మేళా ఏర్పాటు చేస్తామని పల్లెగోపాల్ గౌడ్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## యువతకు స్ఫూర్తినిస్తున్న పల్లె గోపాల్ గౌడ్

### యువతకు క్రీడలు మానసిక ఉల్లాసన్నిస్తాయిన్నారు

### పల్లె సుదర్శన్ గౌడ్ జ్ఞాపకార్థం ఏ. పి.ఎల్. సీజన్ 8 క్రికెట్ రెండవ వారం మ్యాచ్ ప్రారంభం

ఇబ్రహీంపట్నం, 02 ఫిబ్రవరి తెలంగాణ వీణ



రంగారెడ్డి జిల్లా, పల్లె సుదర్శన్ తనయుడు పల్లె గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదిభట్ల మున్సిపాలిటీలో ఏ .పీ.ఎల్. సీజన్ 8 క్రికెట్ మ్యాచ్ ప్రారంభించడం జరిగింది. యువతకు స్ఫూర్తి దాయకంగా నిలిచిన మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పల్లె గోపాల్ గౌడ్. ఈ కార్యక్రమంలో పల్లె గోపాల్ గౌడ్ మాట్లాడుతూ. ఆదిభట్ల నుండి 10 టీములు ఈ మ్యాచ్ లో పాల్గొంటున్నయని ఈ యొక్క మ్యాచ్ లు 7 వారాలు దాకా ఆటలు కొనసాగుతాయి అన్నారు. మార్చ్ 9న గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 55,000 రూపాయలు. రెండవ బహుమతి 22000 వేల రూపాయలు. ఇస్తున్నట్లుగా తెలిపారు. అదేవిధంగా యువతకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తాయని శారీరక దారుధ్యానికి పెంపొందిస్తాయని అన్నారు. ముఖ్యంగా యువత చెడు మార్గాలకు మొగ్గు చూపకుండా ఉండాలని గంజాయి డ్రగ్స్ లాంటి చెడు అలవాట్లకు పోకుండా ఉండాలని పల్లె గోపాల్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన కమిటీని ఎన్నుకున్న మల్లికార్జున కాలనీవాసులు

మేడ్చల్ నియోజకవర్గం తెలంగాణ వీణ ఫిబ్రవరి 02:


నాగారం మల్లికార్జున నగర్ కాలనీవాసులు నూతన కమిటీని ఎన్నుకున్నారు. 5 ఓట్ల మెజారిటీతో వరుసగా 2వ సారీ కూడా అధ్యక్షుడిగా కిస్తిగారి రవిని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా కె.సత్యనారాయణ , ప్రధాన కార్యదర్శి గా సి.హెచ్. మాచార్యని ఎన్నుకున్నారు. ఆర్.కృష్ణ సంయుక్త కార్యదర్శి గా, కోశాధికారి గా డి.కృష్ణ , ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రకాష్ కుమార్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రవి మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి నన్ను రెండవసారి అధ్యక్షునిగా గెలిపించడం సంతోషం అని అందరికీ అందుబాటులో ఉండి కాలనీ వాసుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామని చెప్పారు.



## =కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణాకు తీరని అన్యాయం.

### -కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రం గంగ నరసయ్య

రుద్రంగి 2ఫిబ్రవరి (తెలంగాణ వీణ)



-కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రం గంగ నరసయ్య అన్నారు.నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు, ఎన్డీఏ భాగస్వామ్య రాష్ట్రాలకు దక్కాయని చెప్పారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఈ బడ్జెట్లో గుండు సున్నా చూపెట్టారని తెలిపారు. మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని విమర్శించారు.బీహార్, దిల్లీ, ఏపీ, గుజరాత్‌లకు మాత్రమే ప్రాధాన్యతనివ్వడం కక్ష సాధింపు కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి కేటాయింపులు పెంచకుండా,గత బడ్జెట్ లో కేటాయించిన దాని కంటే మరింత తక్కువ కేటాయింపులు చేసిందని, ఆరోపించారు.కార్పోరేట్లు,బడా కాంట్రాక్టర్లు, ధనవంతుల ప్రయోజనాలకు లబ్ధి చేకూర్చే రంగాల్లో మాత్రం గణనీయమైన కేటాయింపులు చేశారని ఆరోపించారు.

## కేంద్ర బడ్జెట్లో చేనేత రంగాన్ని విస్మరించిన మోడీ ప్రభుత్వం

తెలంగాణ వీణ మోత్కూర్ ఫిబ్రవరి 02



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం కేంద్ర బడ్జెట్లో చేనేత రంగాన్ని మోడీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. ఆయన మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ 2025-26 సంవత్సర బడ్జెట్ కేటాయింపులో కేంద్ర ఆర్థిక మంత్రి చేనేతకు మొండి చెయ్యి చూపిందని టెక్స్ టైల్స్,చేనేతకు కలిపి మొత్తం 5,272 కోట్లు ప్రతిపాధించిన కేంద్ర ప్రభుత్వం టెక్స్ టైల్స్ రంగానికి పెద్దపీట వేసి అందులో చేనేత రంగానికి కేవలం 200 కోట్లు మాత్రమే కేటాంచి చేనేత పరిశ్రమ సంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించ్చారు. ఎక్కువ మంది చేనేత కార్మికులు చేనేత వృత్తిపై అదారపడి జీవిస్తున్నారని చేనేత రంగాన్ని నిర్లక్ష్యం చేయడంతో పరిశ్రమ సంక్షోభంలో కూరుకపోయి కార్మికులు పనులు లేక రోడ్డున పడే అవకాశం ఉందని అందోళన వ్యక్తం చేసారు. చేతివృతులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పుతున్న మోడీ ప్రభుత్వం చేనేత రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి వృత్తిపై అదారపడి జీవిస్తున్న చేనేత కార్మికుల ఆకలిచావులకు ఆత్మహత్యకు కారణం అవుతుందని విమర్శించ్చారు. చేనేత సంక్షేమ బోర్డు కార్మికుల ఉపాధి కనీస వేతనాల ఊసే కేంద్ర బడ్జెట్లో లేదని చేనేత బట్టలను మిల్లుల్లో తయారు చేయకుండా అరికట్టే ఎన్ఫోర్స్ మెంట్ కు నిధులు కేటాయించ కుండా ఆ వ్యవస్థను కూడ నిర్వీర్యం చేసిందని కేంద్ర బడ్జెట్ తో కార్పొరేట్లకే మేలు తప్ప, కార్మికులకు ఒరిగిందేమి లేదని విమర్శించ్చారు.

## వికసిత భారత్ కు రోడ్ మ్యాప్ కేంద్ర బడ్జెట్

తెలంగాణ వీణ మోత్కూర్ ఫిబ్రవరి 02



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం 2025-26 కేంద్ర బడ్జెట్ కేవలం లెక్కల పద్దు మాత్రమే కాదని ప్రధానమంత్రి దార్శనికత స్వావలంబన వృద్ధి మరియు శ్రేయస్సుతో కూడిన వికసిత్ భారత్‌కు ఒక రోడ్ మ్యాప్ లాంటిది అని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ అన్నారు. రైతు సంక్షేమం నుంచి మధ్యతరగతికి ఉపశమనం వరకు మహిళలు, యువతకు సాధికారత కల్పించడం నుంచి స్టార్టప్‌లకు ప్రోత్సాహం వరకు మౌలిక సదుపాయాల కల్పన నుండి పెట్టుబడులను ప్రోత్సహించడం వరకు ఈ బడ్జెట్ దేశంలోని ప్రతి ఒక్కరిని వారి కలను సాకారం చేసే దిశగా ముందుకు తీసుకెళ్తోంది అన్నారు.సాహసోపేతమైన సమ్మిళిత మరియు భవిష్యత్తుకు బంగారు బాట చూపేలా ఉన్న ఈ బడ్జెట్‌ను రూపొందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ లకు కృతజ్ఞతలు తెలిపినారు.

## వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం

**తెలంగాణ వీణ వలిగొండ మండలం ఫిబ్రవరి 02**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు ఆదివారం రోజున త్రిశక్తి ఆలయంలో అక్షరాభ్యాసం చేయించారు. ఎన్ని రోజులు సందు ఎదురుచూస్తున్న వసంత పంచమి రోజున చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం చాలా సంతోషంగా ఉందని చిన్నారుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.



## మందకృష్ణ మాదిగను కలిసిన మేడి ప్రియదర్శిని

**తెలంగాణ వీణ ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 02**

ఉమ్మడి నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి. ప్రియదర్శిని ఆదివారం హైదరాబాద్లో మంద కృష్ణ మాదిగ,ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పద్మభూషణ్ అవార్డు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఎస్సీ.ఎబీసీడీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగకు అండగా ఉంటామని ఆమె తెలిపారు.



## ఫిబ్రవరి 4న వాహనాల వేలం

### ఎక్సైజ్ సీఐ జిన్న. నాగార్జున రెడ్డి

**హుజూర్ నగర్ రూరల్ , ఫిబ్రవరి 2, తెలంగాణ వీణ :**

హుజూర్ నగర్ ఎక్సైజ్ స్టేషన్లో వివిధ కేసుల్లో పట్టుబడిన 35 వాహనాలను బహిరంగ వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ జిన్న నాగార్జున రెడ్డి ఆదివారం తెలిపారు. ఈనెల 4వ తేదీ మంగళవారం జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్ లక్ష్మ నాయక్ ఆధ్వర్యంలో ఈ వాహనాల వేలం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ వాహనాల వేలం లో పాల్గొనదల్చిన వారు 4వ తేదీ ఉదయం 9 గంటలకు ఎక్సైజ్ స్టేషన్ లో ముందస్తు గా నిర్ణీత ధరావతు చెల్లించి వేలం పాటలో పాల్గొనవలసింది గా ఆయన పేర్కొన్నారు.

## బ్రీడింగ్ చెక్కర్స్ వేతనాలు విడుదల చేయాలి

**తెలంగాణం,హుజూర్నగర్ టౌన్,ఫిబ్రవరి 2, తెలంగాణ వీణ**

బ్రీడింగ్ చెక్కర్స్ కు పది నెలలు గా జీతాలు అందక ఆర్థిక ఇబ్బం దులు పడుతున్నామని వెంటనే వేతనం బకాయి జీతాలు విడుద ల చేయాలని వారు డిమాండ్ చే శారు. ఆదివారం హుజూర్ నగర్ లో మీడి యాతో మాట్లాడుతూ సూర్యా పేట డిఎం హెచ్ వో కార్యాలయం లో మలేరియా విభాగం నందు బ్రీడింగ్ చెక్కర్స్ గా విధులు నిర్వహించామని తెలిపారు సీజనల్ వ్యాధులు ప్రబలే సమయంలో జూలై నుండి డిసెంబర్ మాసం వరకు ప్రతి ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో దోమలు ప్రబలకుండా స్ప్రేను పిచికారి చేసి దోమల వ్యాప్తిని అరికట్టడానికి తమ సేవలు వినియోగించుకున్నారని తెలిపా రు.డెంగ్యూ నివారణకే కాకుండా మలేరియా, ఫైలేరియా చికున్ గునియా, జపనీస్ మెదడు వాపు నీటి ద్వారా వచ్చే వ్యాధులు, అన్నిరకాల తట్టు, వైరల్ ఇన్ఫె క్షన్ల వ్యాప్తిని అరిక ట్టేందుకు కూడా పనిచేసి నట్లు తెలిపారు. సంవత్సరానికి 5 నెల ల విధులు నిర్వహించామ ని తెలిపారు

GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**నేటి నుండి జనరల్, ఒకేషనల్ ప్రయోగ పరీక్షలు ప్రారంభం**

**హాజరు కానున్న 3484 జనరల్, 1496 ఒకేషనల్ విద్యార్థులు**

**వరంగల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్**

**వరంగల్/నెక్కొండ 02 ఫిబ్రవరి తెలంగాణ వీణ**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫిబ్రవరి 03 నుండి జనరల్ మరియు ఒకేషనల్ ప్రయోగ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అందులో భాగంగా వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు వరంగల్ జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ తెలిపారు. ఈ ప్రయోగ పరీక్షలు నాలుగు విడతల్లో జరుగుతాయని ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ పరీక్షలు మొదటి విడత ఈ నెల 03 నుండి 07 వ తేదీ వరకు, రెండవ విడత 08 నుండి 12 వ తేదీ వరకు, మూడవ విడత 13 నుండి 17 వ తేదీ వరకు, నాలుగవ విడత 18 నుండి 22 తేదీ వరకు నిర్వహించనున్నారు. ప్రతీ రోజు ఉదయం 09 నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 02 నుండి 05 గంటల వరకు రెండు వేళల్లో పరీక్షలు జరుగుతాయని అన్నారు. పరీక్ష ప్రశ్నా పత్రాలను సంబంధిత ఛీఫ్ సూపరింటెండెంట్లు ముందస్తుగా డౌన్ లోడ్ చేసుకోవాలని, ప్రశ్నా పత్రాల పాస్ వర్డ్ పరీక్షకు సంబంధిత ఎగ్జామినర్ సెల్ ఫోన్ కు గంట ముందు నేరుగా పంపించబడుతుందని, ఆయా పాస్ వర్డ్ లతో మాత్రమే ప్రశ్నా పత్రాలు తెరుచుకుంటాయని, ఆయా ప్రశ్నలతోనే పరీక్షలు నిర్వహించబడుతుందని అన్నారు. ఎట్టి పరిస్థితిలోను ప్రశ్నల మార్పు ఉండదని పరీక్షలకు సంబంధించిన ల్యాబ్ మెటీరియల్, సీ సీ కెమెరాలు, నీటి వసతి, ఎలక్ట్రిసిటీ, ఇంటర్నెట్ తదితర అన్ని సదుపాయాలున్న కళాశాలలనే పరీక్షా కేంద్రాలుగా ఎంపిక చేశామని అన్నారు. విద్యార్థులు హాల్ టికెట్లను కళాశాలల లాగిన్లలో మరియు బోర్డు వెబ్ సైట్ ద్వారా నేరుగా డౌన్ లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఇంటర్మీడియట్ బోర్డు అన్ని ఏర్పాట్లు చేసిందని, విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే టోల్



ఫ్రీ నెం: 9240205555 నెంబరుకు ఫోన్ చేసి అన్ని వివరాలు పొందవచ్చని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 36 జనరల్ పరీక్షా కేంద్రాలు, 07 ఒకేషనల్ కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ద్వితీయ సంవత్సరము జనరల్ ప్రయోగ పరీక్షకు 3484 మంది విద్యార్థులు, ఒకేషనల్ ప్రథమ సంవత్సరము 838, ద్వితీయ సంవత్సరము 658 మొత్తం 1496 మంది విద్యార్థులు ఉన్నారు. అన్ని గ్రూపులు కలుపుకొని మొత్తం 4980 మంది విద్యార్థులు ప్రయోగ పరీక్షకు హాజరు కానున్నారు.

## శ్రీశ్రీశ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం

**ఇబ్రహీంపట్నం, 02 ఫిబ్రవరి తెలంగాణ వీణ**

రంగారెడ్డి జిల్లా, మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు కళ్యాణ మహోత్సవం ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలు 9 నుండి 14 వరకు అంగరంగ వైభవంగా జరుగుతాయని 9 నాడు ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం జరుగుతుందని 11 నాడు స్వామి వారి కళ్యాణం మహోత్సవం 13న వేణుగోపాల స్వామి వారి రథోత్సవ కార్యక్రమం ఉంటుందని దేవాలయ కార్యకర్తలు తెలిపారు ఈ కార్యక్రమంలో అనేక భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులకు పత్రులు కాగలరని కోరారు భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు గ్రామస్తులు ఆలయ ధర్మ కమిటీ కర్తలు తెలిపారు .



## ఫిబ్రవరి 7న వేల గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయండి

### ఎంజెఎఫ్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు- ఒగ్గు విశాఖ

**తెలంగాణ వీణ గరిడేపల్లి మండల ప్రతినిధి పిబ్రవరి 02 :**



మాదిగ జర్నలిస్ట్ మిత్రులు విద్యావంతులు సామాజిక కార్యకర్తలు మేధావులు మాదిగ మిత్రులారా ఫిబ్రవరి 7న వేల గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శనకు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రెండు రాష్ట్రాల్లోని ప్రతి మాదిగ జర్నలిస్టు డప్పు సంకన వేసుకుని హైదరాబాద్ కి రావాల్సిందేనని ఇప్పటికి కూడా డప్పులు కొనుగోలు చేయని వారు ఎవరైనా జర్నలిస్టులు ఉంటే వెంటనే కొనుగోలు చేయాలని ప్రతి జర్నలిస్టు తన సొంత గ్రామం నుంచి మాదిగ బిడ్డలను హైదరాబాదు తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ప్రపంచ చరిత్రలోనే ఏ దేశంలో కనివిని ఎరుగని రీతిలో మాదిగల సాంస్కృతిక ఆయుధమైన డప్పు తో మహా జననేత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నామని తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సామాజిక వర్గము, 99 శాతం ప్రజా సంఘాలు ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అంటూ మన ధర్మపోరాటానికి సంఘీభావం ప్రకటిస్తూనే ప్రత్యక్షంగా ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యేందుకు సమాయత్తమవుతున్నారు ఇలాంటి పరిస్థితులలో మాదిగ బిడ్డలు యుద్ధ రంగంలోకి రాకపోతే తీవ్రంగా నష్టం జరిగే ప్రమాదం ఉంది కాబట్టి ప్రతి మాదిగ బిడ్డ డప్పు సంకన వేసుకొని హైదరాబాద్ రావాలని విజ్ఞప్తి చేస్తున్నామని మాదిగ జర్నలిస్ట్ ఫోరం తెలంగాణ రాష్ట్ర కమిటీ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు ఒగ్గు విశాఖ తెలిపారు.

## ఘనంగా ఐ హెూమ్స్ బ్రోచర్ లాంచింగ్

**ఇబ్రహీంపట్నం, 02 ఫిబ్రవరి తెలంగాణ వీణ**

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీలో ఐ హెూమ్స్ అపార్ట్మెంట్స్ ని ఘనంగా బ్రోచర్ లాంచింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, శేఖర్ మామ, నరసింహ గౌడ్, గోపాల్ గౌడ్ చిరంజీవి గౌడ్ పల్లె గణేష్ , నాగరాజు, కిషన్, పాండురంగారెడ్డి, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, చేతుల మీదుగా బ్రోచర్ లాంచింగ్ చేయడం జరిగింది. ఈ ఐ హెూమ్స్ లో 11 అంతస్తులతో స్విమ్మింగ్ పూల్, మూవీ థియేటర్, అన్ని హంగులతో కస్టమర్లకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు.

## బడ్జెట్లో రాష్ట్రానికి మరోసారి నిరాశే

### మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప మహేష్

**తెలంగాణ వీణ రుద్రంగి**



తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మరోసారి బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ రాష్ట్రానికి నిరాశే ఎదురైందని మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప మహేష్ అన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఇప్పమహేష్ స్పందిస్తూ అన్ని వర్గాలను నిరశపరచమైన బడ్జెట్ను ఉందని అన్నారు రాజీవ్ గాంధీ పీవీ నరసింహారావు డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రులుగా ఉన్న సమయంలో ప్రవేశపెట్టిన బడ్జెట్లు దేశాన్ని మరో స్థాయికి తీసుకెళ్లినట్టు గుర్తు చేశారు తెలంగాణ రాష్ట్రంలో 8 మంది బీజేపీ పార్లమెంట్ సభ్యులు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న సాధించింది సున్నా అని అన్నారు కేవలం ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి ఎన్నికలేని రాష్ట్రాలకు పట్ల విపక్షం చూపడం సరికాదాన్ని అన్నారు మొదటినుంచి కేంద్ర ప్రభుత్వం ఇదే ధోరణి ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలను తీర్చుకుంటుందని అన్నారు ఢిల్లీ బీహార్ రాష్ట్రంలో ఎన్నికల దృష్టిలో పెట్టుకొని కేంద్ర బడ్జెట్ను తయారు చేసినట్టు ఉందని అన్నారు

## ఘనంగా జన్మదిన వేడుకలు

**సిర్పూర్ యు ఫిబ్రవరి 02 (తెలంగాణ వీణ)**

కొమురం భీం అసిఫాబాద్ జిల్లా సిర్పూర్ యు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ భగవంతురావు అధ్వారంలో ఆదివారం రోజున జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు అనంతరం కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తి నిపించి శుభకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జైనూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగవంతురావు పార్టీ మండల్ ఉపాధ్యక్షుడు అరక నాగోరావు మాజీ సర్పంచ్ ఆత్రం రాజేశ్వర్ అర్జున్ ఓం ప్రకాష్ కొవ నాందేవ్ బి ఆర్ ఎస్ మండల్ నాయకుడు మేస్రం నరేష్ గజానంద్ మడావి మానుకో తోడుసం గుణవంత్రవ్ పార్టీ కార్యకర్తలు తదితరులున్నారు



## లక్ష డబ్బులు వేల గొంతుల వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ

**తెలంగాణ వీణ మోత్కూర్ ఫిబ్రవరి 02**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించే లక్ష డబ్బులు వేల గొంతులు మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ కూరెళ్ళశ్రీరాములు మాదిగ మోత్కూరు లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వాల్ పోస్టర్ ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదు లో జరిగే లక్ష డబ్బులు వేల గొంతుల మహా ప్రదర్శనకు మండలంలోని ప్రతి గ్రామము నుండి ప్రతి ఒక్క మాదిగ ఉద్యమానికి సిద్ధమై సంకకు డప్పు వేసుకొని హైదరాబాదుకు కదలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మున్సిపల్ అధ్యక్షులు గజ్జలి వినోద్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె భిక్షం మాదిగ,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ జిల్లా నెంబర్ దాసరి తిరుమలేష్ మాదిగ,కందుకూరి ప్రకాష్ మాదిగ,బందెల రవి మాదిగ,వడ్డేపల్లి జగన్ మాదిగ, సిరిపురం నరసింహ మాదిగ,వస్తుప్పలరాజు మాదిగ,ప్రకాష్ మాదిగ,నరసింహ మాదిగ,సాయికుమార్ మాదిగ, నరేష్ మాదిగ, మత్స్యగిరి మాదిగ,నరసింహ మాదిగ,కందుకూరిఅజయ్ మాదిగ తదితరులుపాల్గొన్నారు.

# వైభవంగా అభయాంజనేయ స్వామి విగ్రహ పున ప్రతిష్టాపన

## తొర్రూరు మండలంలోని మడిపల్లి గ్రామంలో

## శని ఆదివారాల్లో కనుల పండుగగా వేడుకలు

**తొర్రూరు ఫిబ్రవరి 2(తెలంగాణ వీణ)**

తొర్రూరు మండలంలోని మడిపల్లి గ్రామంలో అభయాంజనేయ స్వామి విగ్రహ పున ప్రతిష్టాపన వేడుకలు శని ఆదివారాల్లో కనుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు నాగేశ్వర శర్మ, నరసింహమూర్తి, రాంబాబు, సోంబాబు శర్మల ఆధ్వర్యంలో హెూమాలు అర్చనలు అభిషేకాలు, గణపతి పూజ విశ్వక్సేన పూజలు నిర్వహించారు. గతంలో శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని నూతనంగా అలంకరించి విగ్రహాలను నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు హెూమాలు సీతారామస్వామి కళ్యాణాన్ని గురువయ్య గారు ఆధ్వర్యంలో విద్యాసాగర్ వాణిశ్రీ దంపతుల సహకారంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం రావుల అశోక్ రెడ్డి పరపతి సంఘం ఆధ్వర్యంలో భక్తులకు మహన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆదివారం సాయంత్రం గ్రామంలో స్వామివారి శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ ప్రతినిధులు రామసహాయం కిషోర్ రెడ్డి, వట్టే మహేష్ రెడ్డి, అనిల్ రెడ్డి, మహబూబ్ రెడ్డి, వెంకటేశ్వర్ల రెడ్డి, నలుగురి రామలింగం, రాములు, సంపత్, మోతే అశోక్ రెడ్డి, కేతిరెడ్డి నరసింహారెడ్డి, మోహన్ రెడ్డి, జగన్ తోపాటు అధిక సంఖ్యలో భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ రేవంత్ సర్కార్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**తెలంగాణ వీణ ఆలేరు ఫిబ్రవరి 2**

తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఇచ్చి 14 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు హామీలను అమలు చేయకపోవడం శోచనీయమని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) జిల్లా కార్యదర్శి గడ్డం నాగరాజు విమర్శించారు. యాదాద్రి భువనగిరి ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఆరు గ్యారంటీల అమలు చేయాలని కాంగ్రెస్ సర్కార్ను నిలదీయడానికి ఫిబ్రవరి 20న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గతంలో ఉన్న రైతుబంధును రైతు భరోసాగా 15000 చెల్లిస్తామని చెప్పి ఇంతవరకు రైతులకు రైతు భరోసాను అందించకపోవడం రైతుల నట్టేటను ముంచడమేనని అన్నారు వ్యవసాయ కూలీలకు కూడా చెల్లిస్తామని చెప్పి హామీలు అమలు చేయకపోవడం విడ్డూరమని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయకుండా లబ్ధిదారులను ఎంపిక చేయకుండా గ్రామ సభలలో నామమాత్రంగా లబ్ధిదారుల అర్జీలను వెల్లడించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు పేదవాడికి వైద్యం ఆరోగ్యం రాజీవ్ ఉచిత వైద్యం అని చెప్పిన అమలులో ప్రారంభించలేదు మహాలక్ష్మి పథకం ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పి ఇంతవరకు చెల్లించకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు నేడు ప్రజాసామిక తెలంగాణ కోసం ఉద్యమిస్తున్న ఉద్యమకారుల పైన నేటికీ రేవంత్ సర్కార్ ధమన కాండ కొనసాగిస్తుందని ఎద్దేవ చేశారు.కావున ఆరు గ్యారెంటీ లా అమలు కోసం



ప్రజాస్వామ్య పాలన కోసం రేవంత్ సర్కార్లు నిరదీయడానికి ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ నిర్వహిస్తుందని దీనికి ప్రజలు ప్రజాస్వామ్యవాదులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు మామిడాల బాల మల్లేష్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు మామిడాల సోమయ్య, పైసా రామదాస్,పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మామిడాల ప్రవీణ్, నాయకులు మామిడాల మహేష్ ,మధు పి వై ఎల్ నాయకులు కోలా క్రాంతి, వడ్లకొండ నవీన్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# లింగంపల్లి రామచంద్రయ్యకి సన్మానం

**తెలంగాణ వీణ ఆలేరు ఫిబ్రవరి 2**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గుండ్లగూడ గ్రామానికి చెందిన కవి సౌజన్య, వ్యాసాల వ్యాసుడు మహెూపాధ్యాయడు లింగంపల్లి రామచంద్రయ్య 80 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గుండ్లగూడెం సిఎస్ఐ పాఠశాలలో 2003 2004 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం వారిని మర్యాదపూర్వక కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బండ శ్రీనివాస్, సంతోష్ కుమార్, నరసింహ తదితరులు పాల్గొన్నారు




# తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తెలంగాణ వీణ ఆలేరు ఫిబ్రవరి 2**

తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ నార్మల్ మదర్ డైరీ సంస్థ ప్రదాత గుత్త సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదివారం నిర్వహించి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేశారు అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్, తదితరులు పాల్గొన్నారు



# రేణుక ఎల్లమ్మ ఫ్యామిలీ రెస్టారెంట్ దాబా ప్రారంభం

**తెలంగాణ వీణ ఆలేరు ఫిబ్రవరి 2**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఫ్యామిలీ రెస్టారెంట్ దాబా ఆదివారం ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వయంకృషితో ఉపాధి సంపాదించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండం సంజీవరెడ్డి, మాజీ కౌన్సిలర్ చింతలపాని సునీత శ్రీనివాస్ రెడ్డి, ప్రోప్రైటర్ రాజు, కృష్ణ బుగ్గ నరేష్,కూల నర్సింలు,సలీమ్,విక్రమ్,తదితరులు పాల్గొన్నారు.



# 50 కిలోల బియ్యం అందజేత

**తెలంగాణ వీణ ఆలేరు ఫిబ్రవరి 2**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన నరాల శోభ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పద్మశాలి చేయూత సభ్యులు పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిక్క శ్రావణ్ కుమార్, చింతకింది మురళి, డాక్టర్ సిహెచ్ వెంకటయ్య, వంగరి శివకుమార్,చింతకింది వెంకటేష్,గజ్జల రమేష్,బేటి బాలరాజు, సోమరాజు, ఎలగందుల దయాకర్, బాలరాజు, మెరుగు శ్రీధర్, గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్ పత్రాల దగ్ధం

**తెలంగాణ వీణ ఆలేరు ఫిబ్రవరి 2**

దేశ సంపదను బడా కార్పొరేట్లకు దోచిపెట్టడమే కాకుండా జనవరి 1న పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కూడా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగానే ఉన్నదని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్ధన్ అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి విమర్శించారు . ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ పత్రాలను తగలబెట్టారు ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, జిల్లా నాయకులు తమ్ముడి రమేష్, కుర్రి సత్యనారాయణ, బిరయ్య, సిద్ధులు,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత

**తెలంగాణ వీణ వలిగొండ మండలం ఫిబ్రవరి 02**

యాదాద్రి భువనగిరి జిల్లావలిగొండ మండల్ పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన అయిలమ్మ (అంగన్వాడి ఆయా) చాలా రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు , వారి యొక్కకుటుంబ సభ్యులకి ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5,000 వేల రూపాయలు ఆదివారం రోజునఅందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు , ఫౌండేషన్ సభ్యులుపాల్గొన్నారు.



# యువతను,ఉపాధి సంక్షోభాన్ని విస్మరించిన కేంద్ర బడ్జెట్.

## డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను

**మాడుగులపల్లి ఫిబ్రవరి 02 తెలంగాణ వీణ**




కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025 కేంద్ర బడ్జెట్ లో యువతను, ఉపాధి సంక్షోభాన్ని విస్మరించిందని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను అన్నారు.కేంద్ర బడ్జెట్ దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నోచుకోకుండా ఉందన్నారు.ఈ బడ్జెట్ యువతకు ఉపాధి కల్పన పట్ల స్పష్టమైన నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేసిందన్నారు.ఈ బడ్జెట్ లో అత్యంత స్పష్టమైన లోపం నిరుద్యోగం పై పూర్తి నిశ్శబ్దం నిరుద్యోగం మరియు నిరుద్యోగిత సంక్షోభం ఉన్నప్పటికీ ఆర్థిక మంత్రి తన బడ్జెట్ లో నిరుద్యోగం అనే పదాన్ని ఒక్క సారి కూడా ప్రస్తావించకపోవడం ఈ దేశ నిరుద్యోగ యువత పైన వారి నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు.దేశ యువత నైపుణ్యాభివృద్ధికి కేంద్ర బడ్జెట్ లో కేటాయింపులు లేకపోవడం బాధాకరం అన్నారు.2025 కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉంది తప్ప యువతకు,సామాన్య ప్రజలకు న్యాయం చేకూరేవిధంగా లేదని ఆరోపించారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చి ఉద్యోగాలు ఇవ్వకపోగా ప్రతి ఏటా కేంద్ర బడ్జెట్ లో నిరుద్యోగ యువతకు నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర విభజన హామీలకు ఎలాంటి నిధులు కేటాయించకుండా మరోసారి మోసం చేసిందని తెలిపారు.నిరుద్యోగులను విస్మరించిన బడ్జెట్ ను నిరసిస్తూ దేశవ్యాప్తంగా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే కుంభం

**తెలంగాణ వీణ వలిగొండ మండలం ఫిబ్రవరి 02**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంకంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో కుంభం , పినిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చితకంటి వైద్య శిబిరాన్ని ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. కంటి చూపు ప్రతి ఒక్కరికి అవసరమని పేద ప్రజల కోసం ఫౌండేషన్ సభ్యుల సేవలు అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో చిట్టడి జనార్దన్ రెడ్డి, కుంభ వెంకట్ పాపిరెడ్డి ,కుంభం కీర్తి రెడ్డి, కుంభం శ్రీరామ్ రెడ్డి ,పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, బత్తిని సహదేవ్ గౌడ్, కొండూరు భాస్కర్ గౌడ్, కాసుల వెంకన్న, ఐటి పాముల రవీంద్ర, బత్తిని వరుణ్ , బత్తిని నగేష్ , కొండూరు సాయి గంగాపురం సతీష్, కాంగ్రెస్ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# అప్పుడే కొత్త మూవీ..

## కిరణ్ అబ్బవరం ఈ సారి ఎవరితో సినిమా చేస్తున్నాడో తెలుసా..?


టాలీవుడ్ యాక్టర్ కిరణ్ అబ్బవరం గతేడాది క సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. కాగా ఈ టాలెంటెడ్ యాక్టర్ ప్రస్తుతం దిల్‌రుబా సినిమాలో నటిస్తుండగా.. ఫిబ్రవరి 14న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీ రిలీజ్ కాకముందే కొత్త సినిమా ప్రకటించేశాడు కిరణ్ అబ్బవరం. టాలీవుడ్ యాక్టర్ కిరణ్ అబ్బవరం గతేడాది క సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. కాగా ఈ టాలెంటెడ్ యాక్టర్ ప్రస్తుతం దిల్‌రుబా సినిమాలో నటిస్తుండగా.. ఫిబ్రవరి 14న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీ రిలీజ్ కాకముందే కొత్త సినిమా ప్రకటించేశాడు కిరణ్ అబ్బవరం.

# వాళ్లకు దక్షిణాది అవసరం!



ప్రస్తుతం బాలీవుడ్ చూపంతా.. దక్షిణాదిపైనే ఉన్నదని అంటున్నది నటి రెజీనా కసాండ్రా. ఒకప్పుడు తమను చిన్నచూపు చూసినవారే.. ఇప్పుడు అడిగిమరీ అవకాశాలు ఇస్తున్నారని చెబుతున్నది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. హిందీ చిత్రసీమపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.ప్రస్తుతం బాలీవుడ్ చూపంతా.. దక్షిణాదిపైనే ఉన్నదని అంటున్నది నటి రెజీనా కసాండ్రా. ఒకప్పుడు తమను చిన్నచూపు చూసినవారే.. ఇప్పుడు అడిగిమరీ అవకాశాలు ఇస్తున్నారని చెబుతున్నది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. హిందీ చిత్రసీమపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. 'ఇంతకుముందు సౌత్ %-% నార్త్ సినిమాల మధ్య స్పష్టమైన విభజన కనిపించేది. దక్షిణాది తారలకు బాలీవుడ్‌లో అవకాశాలు దొరకడం చాలా కష్టంగా ఉండేది. సౌతిండియన్స్ అంటే.. సినిమాల్లో అవకాశాలు ఇచ్చేవాళ్లు కాదు. కానీ, కరోనా మహమ్మారి తర్వాత హిందీ పరిశ్రమలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఇప్పుడు బాలీవుడ్‌లో దక్షిణాది నటుల ప్రవాహం పెరుగుతున్నది. బీటౌన్ దర్శకనిర్మాతలు కూడా దక్షిణాది స్టార్‌డమ్‌ను అంగీకరిస్తున్నారు. హిందీ చిత్రాలలోకి వారికీ ఆహ్వానం పలుకుతున్నారు.ఒకరకంగా చెప్పాలంటే.. తమ సినిమాలకు మరింత బలం చేకూర్చడానికి వాళ్లకు దక్షిణాది తారల అవసరం ఏర్పడుతున్నది' అంటూ చెప్పుకొచ్చింది రెజీనా. అయితే, ఉత్తరాది-దక్షిణాది మధ్య భాషే ప్రధాన అడ్డంకిగా ఉండేదనీ, తన విషయంలో ఎప్పుడూ ఆ ఇబ్బంది ఎదురుకాలేదనీ చెప్పింది. ఇప్పుడు అనేక దక్షిణ భారతీయ చిత్రాలు.. ఉత్తరాదిలోనూ అద్భుతమైన విజయాలను సాధిస్తున్నాయనీ, అక్కడి ప్రేక్షకులు మనకు బ్రహ్మరథం పడుతున్నారనీ వెల్లడించింది. తాను కొంచెం ఉత్తరాది అమ్మాయిలాగే కనిపిస్తుండటం వల్ల బాలీవుడ్‌లో ఎలాంటి ఇబ్బందులూ ఎదుర్కోలేదని చెప్పుకొచ్చింది. రెజీనా ప్రస్తుతం తమిళ స్టార్ అజిత్ హీరోగా వస్తున్న 'విదాముయార్చి'లో నటిస్తున్నది. మరో కీలకపాత్ర పోషిస్తున్న అర్జున్ సర్జాకు జోడిగా కనిపించనున్నది.

# విశ్వక్ గామికి అరుదైన గౌరవం



మాస్ కా దాస్ ఇమేజ్‌ని పక్కనపెట్టి విశ్వక్‌సేన్ చేసిన విభిన్న చిత్రం 'గామి'. విద్యాధర్ కాగిత దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా విమర్శకుల ప్రశంసలందుకుంది. గత ఏడాది మార్చి 8న విడుదలైన ఈ సినిమాకు తాజాగా అరుదైన గౌరవం లభించింది. రోటర్‌డామ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ 2025కు 'గామి' అధికారికంగా ఎంపికైంది.ఈ నెల 9వ తేదీ వరకూ జరుగనున్న ఈ వేడుకలో ఈ చిత్రాన్ని ప్రదర్శించనున్నారు. ఈ విషయంపై చిత్రబృందం ఆనందం వ్యక్తం చేసింది. చాందిని చౌదరి కథానాయికగా నటించిన ఈ సినిమాలో మనిషి స్పర్శను తట్టుకోలేని అరుదైన వ్యాధితో బాధపడుతున్న శంకర్ అనే అఘోరాగా విశ్వక్ నటించిన విషయం తెలిసిందే. హిమాలయాల్లో ఉండే ద్రోణగిరి పర్వతశ్రేణుల నేపథ్యంలో ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతుందీ సినిమా. కార్తీక్ శబరీష్ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు.

# నాగచైతన్య తండేల్ మాస్ జాతర..

## ఫోకస్ అంతా అల్లు అర్జున్ స్పీచ్‌పైనే.. !



టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా ప్రాజెక్ట్ తండేల్. చందూమొండేటి డైరెక్షన్‌లో రొమాంటిక్ డ్రామా ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రంలో సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం.తండేల్ మాస్ జాతర ఈవెంట్ నేడు హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో జరుగనుందని తెలిసిందే. ఈవెంట్‌కు అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా రాబోతున్నాడు. కాగా గతేడాది డిసెంబర్ 4న రాత్రి ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో పుష్ప 2 ది రూల్ బెనిఫిట్ షో నేపథ్యంలో అల్లు అర్జున్ రాక సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ (9)కు గాయలయ్యాయని తెలిసిందే.ఈ ఘటనలో అరెస్టైన అల్లు అర్జున్ బెయిల్‌పై విడుదల కూడా అయ్యాడు. మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం కూడా ప్రకటించి అండగా ఉంటామని హామీ కూడా ఇచ్చింది బన్నీ టీం. కాగా తండేల్ మాస్ జాతర ఈ ఘటన తర్వాత జరుగుతున్న ఈవెంట్ కావడం.. అందులోనా అల్లు అర్జున్ చీఫ్ గెస్ట్‌గా వెళ్తుండటంతో బన్నీ స్పీచ్ ఎలా ఉండబోతుందని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోన్న ఈ మూవీని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా ఇది.


# హ్యాట్రిక్ కాంబినేషన్.. ది ప్యారడైజ్ స్టన్నింగ్ వార్త షేర్ చేసిన నాని




టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని అభిమానులను ఎంటర్‌టైన్ చేసేందుకు వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి దసరా ఫేం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నటిస్తోన్న ది ప్యారడైజ్ . ప్రాజెక్టుగా వస్తోన్న ఈ మూవీకి సంబంధించి ఆసక్తికర విషయం షేర్ చేసింది నాని టీం.ఈ చిత్రానికి పాపురల్ మ్యూజిక్ కంపోజర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించబోతున్నాడు. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. మా హ్యాట్రిక్ కాంబినేషన్.. అనిరుధ్‌కు స్వాగతం అంటూ ట్వీట్ చేశాడు నాని. ఇప్పటికే నాని-అనిరుధ్ కాంబోలో వచ్చిన జెర్సీ, గ్యాంగ్ లీడర్ సినిమాలు మంచి టాక్ తెచ్చుకున్నాయని తెలిసిందే. ఇక హ్యాట్రిక్ సినిమా ఎలా ఉండబోతుందోనని అప్పుడే చర్చించుకోవడం మొదలుపెట్టారు నెటిజన్లు, మూవీ లవర్స్.ఈ మూవీని ఎస్‌ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. హింస, రక్తపాతం, తుపాకులు. గ్లోరీ, ఒక మనిషి.. అంటూ ఇప్పటికే నాని- శ్రీకాంత్ ఓదెల టీం విడుదల చేసిన లుక్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రంలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు మెయిన్ విలన్‌గా కనిపించబోతున్నాడని వార్తలు వస్తుండగా.. దీనిపై నాని టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. నాని మరోవైపు హిట్ ఫేం శైలేష్ కొలను డైరెక్షన్‌లో మూడో పార్ట్ హిట్ 3 కూడా చేస్తుండగా.. ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది.




# మహేశ్‌బాబు, జక్కన్న ఎస్ఎస్ఎంబీ 29 షూట్‌కు ప్రియాంకా చోప్రా బ్రేక్.. కారణమిదే..!




టాలీవుడ్,బాలీవుడ్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇండియన్ మూవీ లవర్స్ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి ఎస్ఎస్ఎంబీ 29. ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో వస్తోన్న గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని తెలిసిందే.ఈ మూవీ షూటింగ్ రామోజీఫిలింసిటీలో కొనసాగుతున్నట్టు ఇప్పటికే ఫిలింనగర్ సర్కిల్‌లో వార్తలు రౌండప్ చేస్తున్నాయి. తాజాగా మరో ఆసక్తికర అప్‌డేట్ తెరపైకి వచ్చింది. ప్రియాంకా చోప్రా షూటింగ్ నుంచి బ్రేక్ తీసుకుందట. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో కనిపించింది ప్రియాంకా చోప్రా. తాజా టాక్ ప్రకారం స్వల్ప విరామం తీసుకున్న ప్రియాంకా చోప్రా తన సోదరుడు సిద్దార్థ్ చోప్రా వెడ్డింగ్ కోసం ముంబై వెళ్లిందని సమాచారం.అయితే ప్రియాంకా చోప్రా లేనప్పటికీ షూటింగ్‌కు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు జక్కన్న మహేశ్‌బాబుపై వచ్చే ట్రాక్‌ను షూట్ చేస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్. ఇక త్వరలోనే వెడ్డింగ్ పూర్తి చేసుకుని హైదరాబాద్‌కు తిరిగొస్తుందట. ఆ వెంటనే షూట్‌లో చేరిపోనున్నట్టు తెలుస్తోంది.ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రానున్న ఈ మూవీని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. తుఫాన్ తర్వాత ప్రియాంకా చోప్రా తెలుగులో ఫుల్ లెంగ్త్ రోల్‌లో నటిస్తోన్న తొలి సినిమా ఇదే కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ సినిమాకు తీసుకుంటున్న రెమ్యునరేషన్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. తాజా కథనాల ప్రకారం జక్కన్న ప్రాజెక్ట్ కోసం ప్రియాంకా చోప్రా ఏకంగా రూ.30 కోట్లు తీసుకుంటుందని ఇప్పటికే వార్తలు వచ్చాయి.


Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written